# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం18, డిసెంబర్, 2022 16 పేజీలు


## రుణాలు తీసుకున్న మహిళలు చనిపోతే రుణం మాఫీ



16లో..

# దేవతల గద్దెల ప్రగతిపై నిర్లక్ష్యం ఎందుకు?



2 లో..

చెత్తచెదారం తొలగించే పనులపై అశ్రద్ధ

భక్తులకు నీడలేకుండా కిందకు రాలిన టార్బిన్లు

పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న ఎండోమెంట్ ఈవో

గద్దెల చుట్టు తొలగించని చెత్త బస్తాలు

పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంపై పూజార్లు ఆవేదన

ఇంకా 40 రోజులే మిగిలిన మీని మేడారం జాతర

తాడ్వాయి, ప్రభాతవార్త:
మినీ మేడారం జాతర ఇంకా 40 రోజులే మిగిలింది. భక్తుల రద్దీ పెరుగుతూనే ఉంది. భక్తుల రద్దీతో దేవతల గద్దెల చుట్టూ భక్తులు కిక్కిరిసి పోతున్నారు.గద్దెల ప్రగతిని పట్టించుకోవాల్సిన దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. గద్దెల చుట్టూ పేరుకు పోయినా చెత్త చెదారాన్ని బస్తాలో నింపి తొలగించకుండా ఎక్కిడివి అక్కడే వదిలి వేసారని ఆరోపణలు వస్తున్నాయి.

# ధనుర్మాసం పరమ పవిత్రం



2 లో..

జనవరి 14 వరకు కొనసాగనున్న ధనుర్మాస పూజలు

భక్తులతో పోటెత్తుతున్న ఆలయాలు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్
సూర్యదేవుడు ధనస్సు రాశిలో ప్రవేశించడంతో మొదలై సంక్రాంతి ముందు రోజు భోగి పండుగ రోజు వరకు సూర్యుడు మకర రాశిలోకయి ప్రవేశించేంత వరకు ఉండే మాసం ధనుర్మాసం. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబర్ 17వ తేదీన ప్రారంభమై జనవరి 14న ముగియనుంది. డిసెంబర్ 17వ తేదీ నుండి స్వామి వారికి నిర్వహించే సు ప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. వైష్ణవులు ధనుర్మాస వ్రతానికి శ్రీకారం చుడతారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన మాసం ధనుర్మాసం. గోదాదేవి(ఆండాళ్) మార్గళి వ్రతం పేరుతో ధనుర్మాసమంతా విష్ణు వ్రతం చేపట్టి స్వామిని కీర్తించింది.

## విధులకు గైర్హాజరైన ఎంపిడీఓపై
# జెడ్పిచైర్మన్ ఆగ్రహం

విధులు చేతకాకపోతే ఇళ్లకు వెళ్లవచ్చు ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు



16లో..

# రేషన్‌షాపును తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

జనగామ రూరల్, ప్రభాతవార్త :
సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జనగామ మండలం అడవికేశ్వాపూర్ గ్రామంలోని రేషన్‌షాపును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేసి వినియోగదారులకు అందుతున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు.



16లో..

## వాడి వేడిగా
# కౌన్సిల్ సమావేశం



16లో..

బల్దియాకు నిధుల కరువు

కాంట్రాక్టర్లు ముందుకు రాక అభివృద్ధికి తిప్పలు

డివిజన్లలో ప్రారంభోత్సవాలకే పరిమితమైన అభివృద్ధి పనులు

అసహనం వ్యక్తం చేస్తున్న పలువురు కార్పోరేటర్లు

మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం

# ధనుర్మాసం పరమ పవిత్రం

ధనుస్సంక్రమణం రోజు స్నానాలు, పూజలు, జపాలు చేయడం మంచిది. సూర్యాలయాలు, వైష్ణవాలయాలు సందర్శించడం శుభప్రదం. విష్ణు ఆలయాల్లో ఉదయం పూట అర్చనలు చేసి నివేదనలు చేసి వాటిని పిల్లలకు పంచుతారు. దీనిని బాలభోగ అని పిలుస్తారు. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్ధనకు అనువైన మాసం అని అర్ధం. ధను అనగా దేని కొరకు ప్రార్ధించడమో అనే అర్ధం. ఆండాళమ్మ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కళ్యాణం ప్రసాదాలు మొదలైనవి ద్రావిడ దేశ సంప్రదాయమే అని పెద్దలు చెబుతారు. తిరుమలలో ధనుర్మాసం నెల రోజులు సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేస్తారు. సహస్రనామార్చనలో తులసీదళాలకు బదులుగా బిల్వ పత్రాలను ఉపయోగిస్తారు. శయన బేరంగా ఈ ధనుర్మాసంలో రజిత శ్రీ కృష్ణస్వామిని అర్చిస్తారు. ఇది తిరుమలలో జరిగే సం ప్రదాయం.

### బ్రహ్మ ముహూర్తంలో పారాయణం...

ఈ ధనుర్మాసంలో ఉభయ సంధ్యలో ఇల్లు శుభ్రం చేసి దీపారాధన చేయడం వలన మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దరిద్రం దూరం అవుతుంది. ఈ మాసంలో ప్రతి రోజు బ్రహ్మ ముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తధ్యమని శాస్త్ర వచనం. సాక్షాత్ భూదేవి, అవతార మూర్తి అయిన అండాల్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రావిడ భాషలో తిరు అనగా పవిత్రమైన, పావై అనగా వ్రతం. త ప్రబంధం అని అర్ధం. వేదాల, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని మన పూర్వాచార్యులు ప్రస్తుతించియున్నారు. ఉషనిషత్తులే గోదాదేవి నోట సర్వ సులభరీతిలో వెలువడినాయని, తిరుప్పావై మహావిష్ణు పాద పద్మాలను అందుకోవడానికి మార్గదర్శకాలని చెప్పబడింది. ఈ మాసంలో విష ్ణువును మధుసూదనుడు అనేఊ పేరుతో పూజించి మొదట పదిహేను రోజులు చక్కెర పొంగలి, లేదా పులగం స్వామికి నైవేద్యంగా సమర్పించాలి. తరువాతి పదిహేను రోజులు దద్దోజనం అర్పించాలి. పెళ్లీడు అమ్మాయిలు తమ ఇళ్ల ముందు ముగ్గులు, గొబ్బిళ్లతో పూజలు చేయడం వలన కోరిన వరుడు లభిస్తాడు. గోదాదేవి మార్గళి వ్రతం పేరుతో విష్ణువును ధనుర్మాసమంతా పూజించింది.

### శ్రీ కృష్ణుడికి తులసిమాల...

ప్రతి రోజు ఒక పాశురంలో స్వామిని కీర్తించేది. ఈ వ్రతం వల్ల మోక్షం సిద్ధిస్తుంది. శ్రీ కృష్ణుని ధనుర్మాసం నెల రోజులు తులసి మాల సమర్పించే యువతులకు నచ్చిన వరుడితో వివాహం జరుగుతుంది. ధనుర్మాస వ్రతం దీని గురించి మొదట బ్రహ్మదేవుడు నారద మహర్షికి వివరించినట్లు పురాణ కథనం. ధనుర్మాస వ్రతానికి సంబంధించిన అంశాలు బ్రహ్మాండ, ఆదిత్య పురాణాల్లో, భాగవతంలో, నారాయణ సంహితలో కనిపిస్తాయి. వ్రతం ఆచరించుకోవాలనుకునే వారు శక్తి మేరకు విష్ణు ప్రతిమను తయారు చేయించి పూజా గృహంలో ప్రతిష్టించుకోవాలి. ప్రతి రోజు సూర్యోదయానికి ముందు లేచి స్నానాధికాలు ముగించాలి. పంచామృతాలతో శ్రీ మహావిష్ణువును అభిషేకించాలి. అభిషేకానికి శంఖం ఉపయోగించడం మంచిది. తరువాత తులసీదళాలు, పూలతో అష్టోత్తర సహస్రనామాలతో స్వామిని పూజించి నైవేద్యం సమర్పించాలి. ఈ నెల రోజులూ విష్ణు కథలను చదవడం, తిరుప్పావై పఠించడం చేయాలి. నెల రోజులు చేయలేని వారు పదిహేను రోజులు, 8 రోజులు లేదా కనీసం ఒక్క రోజైనా ఆచరించవచ్చు. వ్రతాచరణ తర్వాత బ్రహ్మచారికి దానమిస్తూ ఈ శ్లోకం పఠించి ఆశీస్సులు పొందాలి.

### శ్లోకం: మధుసూదన దేవేశ ధనుర్మాస ఫలప్రదా

తవ మూర్తి ప్రధానేన మమసంతు మనోరధా

ధనుర్మాస వ్రతం చేయడం వల్ల ఇహలోక సుఖాలు, పరలోక మోక్షం పొందుతారు. ఆత్మ, పరమాత్మను చేరడానికి ఉపకరించేదే ధనుర్మాస వ్రతం. ప్రాచీన కాలం నుండి భారతీయులందరూ ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నారు. భక్తి మార్గం చేత భగవంతున్నీ సులభంగా వశపర్చుకోవచ్చని నిరూపించిన ఆరాధన తపస్విని గోదాదేవి తన పాశురాలో చివరి పాశురంలో సూచించిన విధంగా ఈ తిరుప్పావై పారాయణ చేసి వారికి తిరుప్పావై గాన శ్రవణం చేసిన వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్య ముక్తి ప్రదాయం కాగలదని ఆశిద్దాం.

ఈ మాసంలో వేకువజామున చేసే పూజలో ప్రసాదంగా పులగం, పాయసం, దద్దోజనం సమర్పిస్తారు. చలికాలంలో కడుపులో జఠరాగ్ని పెరిగి తద్వారా ఆకలి పెరుగుతుంది. ఈ జఠరాగ్ని సాత్వికాహారం తీసుకోవడం వల్ల చల్లబడుతుంది. పాలు, పెరుగు, పెసరపప్పులతో చలువ చేసే గుణం ఉన్నందు వలన ప్రసాదంగా వాటిని వినియోగించడం జరుగుతుంది.

## దేవతల గద్దెల ప్రగతిపై నిర్లక్ష్యం ఎందుకు?



(మొదటి పేజీ తరువాయి..)

సమ్మక్క సారలమ్మ గద్దెల చుట్టూ చెత్త బస్తాలు నిల్వ ఉంచారు. ఇదేమి చోద్యమో గానీ ఇంతా నిర్లక్ష్యం ఎక్కడా లేదు అనే విమర్శలు వస్తున్నాయి. ఇదీ ఇలా ఉండగా భక్తులు దేవతాలు దర్శించుకునే సమయంలో ఎండ తీవ్రతా తగలకుండా గద్దెలపైన టార్పిన్లు కట్టారు. అవి పటిష్టంగా లేకుండా పోవడంతో కిందకు జరిగాయి. దీంతో దేవతాలను దర్శించుకునే సమయంలో భక్తులకు ఆటకాంలు ఏర్పడుతున్నాయి. దీంతో వేలాది మంది భక్తులు ఇక్కట్లు పడుతున్నామని అంటున్నారు. గద్దెల చుట్టూ బస్తాలలో చేత్త చెదారం నిల్వ ఉంచడం చూసిన పూజర్లు ఎండోమెంట్ అధికారుల వ్యవహారంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈవోకు ఈ విషయాన్ని పలు దఫాలుగా చెప్పామని తెలిపారు. పట్టించుకోవడం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారుల ఎవరైనా దర్శనకి వస్తే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అని అంటున్నారు. గద్దెల ప్రగతీని ఏమాత్రం పట్టించుకోకుండా పోవడంపై అందరూ అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అప్రమత్తతే అసలు మందు, ముందుగా గుర్తిస్తే టిబి నివారణ సాధ్యమే

**చింతలపాలెం డిసెంబర్ 17 ప్రభాతవార్త**

అప్రమత్తతే అసలు మందు, ముందుగా గుర్తిస్తే టి.బి నివారణ సాధ్యమేనని హెల్త్ సూపర్‌వైజర్ సిహెచ్.రాజ్‌కు మార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చి ంత్రియాల గ్రామంలో టిబి.వ్యాధిని గుర్తించి మెరుగైన చికిత్సలుఅందించుటకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరిసర గ్రామాలలో 15 రోజులు సర్వే చేస్తామనా న్నరు. సరైన సమయంలో పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం అందిస్తున్న మందులు సకాలంలో వాడితే టిబి. తప్పక నయమవు తుందనా న్నరు. ప్రతి ఒక్కరు టి.బి పట్ల అప్రమత్తంగా ఉంటూ టి.బి.నివారణకు కృషి చేయాలన్నారు. ఈకార్య క్రమంలో సూపర్‌వైజర్ బందె రాములు, ఏఎన్ఎంలు గోవిందమ్మ, సుజాత, ఆశావర ్కర్లు, వాలంటీర్లు తదితరులున్నారు.

# డబల్‌బెడ్ రూం ఇళ్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**చింతలపాలెం డిసెంబర్ 17 ప్రభాతవార్త**

డబల్ బెడ్‌రూం ఇళ్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శనివారం తహసిల్దార్ సచిన్ చందర్‌తివారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో రెండు పడక గదుల పథకం కింద మంజూరై నిర్మించబడిన ఇళ్ల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 18వ తేది నుండి 27వ తేది వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటలకు తహసిల్దార్ కారా ్యలయం నందు సంబంధిత గ్రామస్థులనుండి దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. ఈ దరఖాస్తు మహిళల పేరున నిర్ణీత నమూనాయందు పూర్తి వివరాలుపొందుపరిచి దరఖాస్తు వెంట ఆధార్‌కార్డ్ జిరాక్ ్స, రేషన్‌కార్డు జిరాక్స్,ఓటర్ గుర్తింపుకార్డు జిరాక్స్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, వికలాంగులైనచో సదరం సర్టిఫికెట్, మాజీ సైనికోద్యోగులు అయితే జిల్లా సైనిక సంక్షేమ అధికారిచే జారీ చేయబడిన ధృవపత్రాలు జతపరచవలెనన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామస్థులు నిర్ణీత గడువులోపు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలన్నారు.



## యువజన సంఘాల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండ కలెక్టరేట్,17డిసెంబర్,ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూయువ కేంద్రం నల్లగొండ వారి ఆధ్వర్యంలో క్రీడాసామాగ్రి పంపిణి కొరకు నెహ్రూ యువకేంద్రంలో అనుసంధానమైన యువజన సంఘాలు, మహిళామండలిల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్రం అధికారి ప్రవీణ్ సింగ్ శనివారంఒక ప్రటనలో తెలిపారు.ఈ నెల 31లోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ధరఖాస్తులను పరిశీలించి యువజన సంఘాలు, మహిళామండలిలకు క్రీడా సమాగ్రి ఇవ్వనున్నట్లు తెలిపారు.2021,22 సంవత్సరంలలో క్రీడా సామాగ్రీ తీసుకున్న వారు యువజన సంఘాలు, మహిళామండలివారు అనర్హులని తెలిపారు. వివరాలకోసం నెహ్రూ యువకేంద్రం కార్యాలయంలో లేదా 9052798602 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలలని కోరారు.

# రుణాలు తీసుకున్న మహిళలు చనిపోతే రుణం మాఫీ

### అభయహస్తం కింద చెల్లించిన 500 డిపాజిట్లు వడ్డీతో సహాత్వరలో చెల్లింపు

### స్వయం సహాయక బృందాల జాతీయ స్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలను మరింత వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు రైతు వేదికల మహిళా వేదికలు నిర్మించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న సీఎం కేసిఆర్ స్వయం సహాయక బృందాల్లో షూరిటీ లేకుండా మూడు లక్షల రుణాలు తీసుకున్న మహిళలు దురదృష్టవశాత్తు చనిపోతే వారి రుణాలను మాఫీ చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. మూడు లక్షల రుణం తీసుకొని కొంత చెల్లించిన తర్వాత చనిపోతే... చెల్లించిన మొత్తాన్ని పూర్తిగా వారి కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు చెప్పారు. అత్యుత్తమంగా పని చేసిన స్వయం సహాయక బృందాలకు జాతీయ స్థాయిలో నాబార్డు, ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సమాఖ్య ఎనబుల్ సంస్థలు కలిసి మర్రి చెన్నారెడ్డి, మానవ మనరుల అభివృద్ధి సంస్థలో అవార్డులు ఇచ్చే నేటి కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు. జాతీయ స్థాయిలో తెలంగాణకు చెందిన కామారెడ్డి మండల మ్యూచువల్ ఎయిడెడ్ సహకార సమాఖ్యకు మొదటి బహుమతి దక్షిణ భారత దేశ కేటగిరిలో హనుమకొండ జిల్లా బ్రహ్మదేవరపల్లి మండల మ్యూచువల్ ఎయిడెడ్ సహకార సమాఖ్యకు రెండో బహుమతి రావడం పట్ల మంత్రి ప్రత్యేకంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇదోక మంచి కార్యక్రమం. నాకు ఆసక్తి గల కార్యక్రమం, 40 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని గ్రామాలు, కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే మహిళల వద్ద డబ్బులు ఉండాలని గట్టిగా నమ్ముతున్నానని, మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందితే వారిపై అరాచకాలు కూడా తగ్గుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కాకి మాధవరావు, వరంగల్ జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు మహిళల పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉన్నదో గమనిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. మహానుభావుడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డ్వాక్రా గ్రూప్ప పెట్టారు అప్పుడు బ్యాంక్స్ దగ్గర వమిళలు కనిపిస్తే మహిళల మీద అభండాలు వేసే వారు కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు ఆర్ధికంగా మహిళలు పైకి వచ్చారని కుటుంబం వారిని గౌరవిస్తుందని ఆ కుటుంబాన్ని మహిళలు కాపాడుతున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రాల నుంచి మహిళలు రాగా వీరందరిని అభినందిస్తున్నారు. తెలంగాణకు రెండు అవార్డులు రావడం పట్ల ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ సుల్తానియా, మాజీ సిఎస్ కాకి మాధవరావు, నాబార్డు మాజీ చైర్మన్లు, చింతల కోటయ్య, సాధన్, సంస్థ సీఈవో మీనన్ బోర్డు డైరెక్టర్ శంకర్ పాండే, ఏపీ మాస్ వైస్ చైర్మన్ మహిపారాలి, చైతన్య, మేనేజింగ్ ట్రస్టీ సుధా, కోఠారి, ఏపీ మాస్ సీఈవో సీపీఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

**చండూరుటౌన్,17డిసెంబర్,ప్రభాతవార్త:**

బాలకార్మిక నిర్మూలన వ్యవస్థకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇడికుడ గ్రామ సర్పంచ్ నల్ల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలోపెట్టుకోవద్దని సూచించారు.బాల్యవివాహాలు ని ర్మూలించాలని, 18సంవత్సరాలు నిండిన తరువాతనే పిల్లలకు వి వా హా లుచేయాలని అన్నారు.దీనికి సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.

అనంతరం గ్రామ సర్పంచును బాలబాలికల సంరక్షణ కమిటి చైర్మన్‌గా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆశావర్కర్లు,గ్రామస్తులు, యువకులు, మహిళాసంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికల అత్యాచార కేసులో నిందితుడు అరెస్టు

**మామునూర్ ఎసిపి ఎ. నరేష్**

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 17: మైనర్ బాలిక పై హత్యాచారం కేసులో మామునూర్ ఇన్స్ పెక్టర్ క్రాంతి కుమార్ అధ్వర్యంలో అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు శనివారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎసిపి ఎ.నరేష్ వెల్లడిస్తూ నిందితుడు బోల్లికుంటకు చెందిన కందుల శ్రీకాంత్ దగ్గరి బందువు అయిన అమ్మాయిని



ప్రేమ పేరుతో మామమాటలు చెప్పి పెళ్లి చెసుకుంటానని నమ్మించి బాధితురాలిని మానభంగం చేసి గర్భవతిని చేసాడు. నేరస్తుని పై ఫోక్సో చట్టం కింద రేప్ రేసు నమోద్ చేశామని మామునూర్ పోలీసులు సదరు నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తల్లిదండ్రుల తమ యొక్క పిల్లల యొక్క నడవడికలపై కొంచం నిఘా వేసి ఉంచాలని ఎంత దగ్గరి బంధువులు అయినా కూడా ఎవరి పరిధిలో వాళ్లను ఉండేలా చూసుకోవాలని పిల్లలకు చెప్పాలని ఈ సందర్భంగా ఎసిపి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగగిరిలో షర్మిల జన్మదిన వేడుకలు



చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్య క్షులు వైఎస్ షర్మిల జన్మదిన వేడు కలు మండలంలో శనివారం ఘనం గా జరిగాయి. ఈ మేరకు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో లింగ గిరిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు జక్క వెంకన్న కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల శాఖ అధ్య క్షులు భూక్య సురేందర్, భూక్య బాలు, భూక్య లాలు, ఎస్టీ సెల్ అద్యక్షులు అలువాల సాయి, జాటోతు అశోక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో మెలుకువలు పాటించాలి



దుగ్గొండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

విద్యార్థులు గణతం అంటే భయపడవద్దని స్థానిక తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభ పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులకు గణితంలో సులభ తరంగా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. మెలుకువలు పాటించి పాటవాలు చెప్పాలన్నారు. విద్యార్థులకు గుణితంలో మేదస్సును పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాల న్నారు. అనంతరం జిల్లా స్థాయిలో విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలు భయంతో వెళ్లి రాయవద్ద న్నారు. ప్రశాం త వాతావరణంలో వెళ్లి పరీక్షలు రాసినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్య క్రమం లో గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎంఎ అజీజ్, ప్రధానో పాధ్యాయుడు ప్రవీణ 'కుమార్, రాష్ట్ర పరిశీలకుడు, దొమ్మాటి బిక్షపతి, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు ఆనందం, జిల్లా కోశాది .కారి లోకేశ్వరరావు పాల్గొన్నారు.

# కొరివి పెట్టాల్సిన కొడుకే కాలయముడు అయ్యాడు

**◆తండ్రిని చంపిన కేసులో తనయుడు అరెస్ట్ ◆సమావేశంలో ఎసిపి శ్రీనివాస్**



వేలేర్ భ్రాతవార్త డిసెంబర్ 17: తండ్రిని చంపిన కేసులో తనయుడును ధర్మాసాగర్ ఇన్స్ పెక్టర్ ఒంటేరు రమేష్ ఆద్వర్యంలో పోలీసులు అరుస్ట్ చేసి దిమాండ్‌కు పంపారు. ఈ ఆరెస్ట్ కు సంబందించి శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశ:లో ఎసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడిస్తూ 15వ తేది సాయంత్రం మండలంలోని బండ తండాకి చెందిన భూక్య లెక్క నాయక్(63)ను అతని కుమారుడు భూక్య సారయ్య (30) ఇరువురు కలిసి మాటు తండా శివారులోని పొలం వద్ద మధ్యం పేవించిన అనంతరం గేదెను విక్రయించిన క్రమంలో 2500 ఇవ్వాల్సిన విషయంలో గొడవ జరగగా పక్కనే ఉన్న కర్రతో తండ్రి మోహంపై దాడి చేసి కింద పడిన తండ్రి చాతిపై కాలుతో నలపడంతో శ్వాస తోల్పోయాడని అప్పటికే స్థానికులు స్పందించి లెక్కను చికిత్సకోసం వరంగల్ లోని ప్రభుత్వ హాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. నిందుతుడైన కొడుకు పై వేలేర్ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 117.2022కింద 290,324,302 కేసు యమోదు చేసి రిమిండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వేలేర్ ఎస్సై కె.నవీణ్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఓ వివాహిత మహిళా అదృశ్యమైన సంఘటన మండలంలోని బోడమాణిక్యతండా గ్రామంలో వెలుగు చూసింది. తండాకు చెందిన భూక్య దస్రు కూతురును కొత్తగూడ సమీపానికి చెందిన బోడ సురేష్‌తో వివాహం జరిపించారు. అనంతరం పుట్టింటికి వచ్చిన కూతురు శుక్రవారం నుండి కనిపించడం లేదన్నారు. బందువులు, కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికినా ఆచూకి లభించడం లేదన్నారు. మహిళా తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

## పార్ధీవ దేహాలకు నివాళ్లులు అర్పించిన కొండేటి

హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17: మండలంలోని నటరాజ్ కిరాణం గంగారపు సత్యదేవ్ నాగారం మాజీ సర్పంచ్ బండారి పద్మ యొక్క తండ్రి తోట కొమురయ్య శివైక్యం చెందగా పార్దీవదేహానికి బిజెపి మాజీ ఎమ్మెలే కొండేటి శ్రీధర్ పూల మలాలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యం అందించి సంతాపం శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాల్లపల్లి కుమారస్వామి, సీనియర్ నాయకులు మారేపల్లి రామచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.




## బాలికలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఎలాంటి ఇబ్బందులు ఎదురైనప్పటికి బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఎస్ఐ తోట మహేందర్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం బాలిక సాధికారత క్లబ్ సమావేశం హెచ్‌ఎం కే.ఫ్లోరెన్స్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ బాలికలు పాఠశాల స్థాయి నుండే ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోవాలన్నారు. చదువులపై దృష్టి సారిస్తూ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అలాగే ఈవిటిజింగ్, వేదింపులు, దూషణలు అనుచిత వాఖ్యలను నివారించడే బాలిక సాధికారత క్లబ్‌ల లక్ష్యమన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. కాగా పాఠశాలలో 84మంది బాలికలు ఉండగా ప్రతి తరగతికి ఇద్దరు బాలికలు చొప్పున ఈ క్లబ్‌లో హెచ్‌ఎం కన్వీనర్‌గా, మహిళా కానిస్టేబుల్ సభ్యునిగా ఉంటారన్నారు. ప్రతి నెల సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు ఉమారాణి, పోలీస్ సిబ్బంది, కళ్యాణి, సిహెచ్ మాధవి, కే.మాధవి, చింతకింది ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు



నర్సంపేట/నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని నాగుర్లపల్లి, బానోజిపేట గ్రామాల్లో, నల్లబెల్లి మండలంలో నందిగామ, రేలకుంట, లెంకాలపల్లి గ్రామాల్లో ప్రొహిబీషన్, ఎక్సైజ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటు సారాను, వందల లీటర్ల పులియబెట్టిన పానకంను ద్వంసం చేసి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సూపరిండెంట్ మురళీధర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ రాజసమ్మయ్య, ఎస్‌హెచ్‌వో నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్ రాజేశ్వరి, ఎస్ఐ నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ సదానందం, లింగేశ్వర్, శ్రీను డిటిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని ముగ్ధంపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు చీకటి ప్రసాద్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దూపటి ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి ముత్తినేని వెంకటేశ్వర్లు, శక్తి కేంద్రం ఇంచార్జి బండారి సాంబయ్య, గోలి యుగేందర్, కిసాన్, మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కట్కూరి దామోదర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జూలూరి వెంకటేశ్వర్లు, కొమ్మ కుమార్ పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి పరామర్శ

*రాయపర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని కొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ అంబటి రమాదేవి భర్త అంబటి కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించగా శుక్రవారం అంత్యక్రియలలో పాల్గొని వారి ప్రార్ధీవ దేశానికి నివాళ్ల అర్పించి బాధిత కుటుంబాన్ని ఎంపిపి జినుగు అనిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, జిల్లా రైతు బంధు డైరెక్టర్ మందటి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కందికట్ల స్వామి, స్థానిక ఎంపిటిసి కందికట్ల రాదమ్మ, రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొమ్మటి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవిన్యూ సహాయకుల నిరసన

*పర్వతగిరి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



జాబ్ చార్ట్ ప్రకారమే విధులు కేటాయించాలని వరంగల్ జిల్లా జాక్ కో కన్వీనర్ దాసరి రాజు, పోగుల రమేష్ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. గ్రామ రెవిన్యూ సహాయకులు జాబు చార్జు ప్రకారం కాకుండా ఇతరాత్ర పనులు కేటాయించడం వలన వీఆర్‌ఏలు ప్రమాదాల బారిన పడుతు గ్రాయాల పాలు కావడం లేదా మరణించడం జరుగుతున్నందున జాబ్ చార్ట్ ప్రకారం మాత్రమే వీఆర్‌ఏలకు విధులు కేటాయించాలని కోరుతూ, ప్రభుత్వ వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలు అయిన పే స్కేల్, పదోన్నతులు వారసులకు ఉద్యోగాలు వెంటనే కల్పించాలరి కోరుతూ తహసీల్దార్‌కు జిల్లా జాక్ కో కన్వీనర్ దాసరి రాజు ఆద్వర్యంలో వినతిపత్రం అందించిన నిరసన తెలిపారు.

## పలు వివాహ వేడుకలకు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

*పోచమ్మమైదాన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ వేడుకలో అధికార ప్రతినిధి తాబేటి వెంకట్ గౌడ్, ముఖ్యనాయకులు, కందిమల్ల మహేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలి

*పర్వతగిరి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఎస్సీ కుల పెద్దలకు ఉపయోగంలోకి తీసుకురాకపోవడం హాస్యాస్పదంగా ఉందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పొడేటి దయాకర్ అన్నారు. కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా దయాకర్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీలకు సొంతమైన కమ్యూనిటీ హాలును గ్రామపంచాయతీ సొంతం చేసాని ఆ హాల్లో ఎస్సీ యువకులకు సంబంధించిన వస్తు సామాగ్రి కూడా ఎవరికి ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తక్షణమే కమ్యూనిటీ హాల్ సామాగ్రిని ఎస్సీ వర్గానికి చెందిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ కుల పెద్దలకు సంబంధించిన వస్తు సామాగ్రి ఆ హాల్లో నిరుపయోగంగా ఉన్నాయని దానిని వెంటనే ఉపయోగంలోకి తీసుకోవాలని కోరారు. స్థానిక సర్పంచి కార్యదర్శిలకు పలుమార్లు విజ్ఞప్తి ద్వారా విన్నవించిన కూడా స్పందిచకపోవడం విడ్డూరమని ఇప్పటికైనా మండలాధికారులు వీటిపైన జోక్యం చేసుకొని న్యాయం చేయాలని లేని పక్షంలో కలెక్టర్ దృష్టికి విజ్ఞప్తి ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.



ఈ కార్య క్రమంలో కేవిపిఎస్ నాయకులు పసునూరి యాకేష్, గడ్డం ఏకాం బరం, ఒగ్గు శ్రీను, పొడేటి నరేష్, కొండేటి ఎల్లయ్య, పసునూరి వెంకన్న, కొండేటి మహేందర్, ఎల్లమ్మ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువ మోర్చా ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం

*రాయపర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పాకిస్తాన్ విదేశాంగా శాఖ మంత్రి భారతదేశంపై భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడిపై చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట యువమోర్చా అధ్యక్షులు చెంగల సురేష్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు జడ సతీష్, బిజెపి జిల్లా నాయకులు, కుందూరు మహేందర్‌రెడ్డి, కొండేటి సత్యం, జిల్లా నాయకులు రామగిరి ప్రశాంత్, వర్ధన్నపేట నియోజకవర్గ యువమోర్చా కో కన్వీనర్ వెలిశాల రాకేష్, పట్టణ ఉపాధ్యక్షుడు వెలమల కంటి గిరిప్రసాద్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు కొండేటి బాబు, జిల్లా నాయకులు తేజా నాయక్, బానోతు దేవేందర్, గోరుకంటి శివారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాహశీల్దార్‌కు మొమోరాండం సమర్పించిన కిసాన్ మోర్చా నాయకులు

*వేలేర్ భ్రాతవార్త డిసెంబర్ 17:*



రైతులు పడుతున్న సమస్యల గూర్చి వేలేర్ మండల తామశీల్దార్ దేవుల పల్లి సమ్మయ్యకు మండల కిసాన్ మోర్చా నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు మారుపాక కోటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పుల్లల రాజిరెడ్డి హజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, రైతుల విషయంలో చిన్న చూపు చూస్తుందని అన్నారు. ఇప్పటి వరకు లక్ష రూపాయల రుణమాఫీ అతీగతి లేదని, ఫసల్ భీమా యోజన పూర్తి స్థాయిలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. వడ్లు కొనుగోలు విషయంలో ధరణి ఫోర్టల్ లాంటి విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ధరణిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరి తక్కల్ల నల్లి అమృతరావు, సెక్రెటరి సామల మధు కుమార్, కిసన్ మోర్చా మండల బిజెపి అధ్యక్షుడు ఎం.అశోక్,నవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన

*రాయపర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిఅండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఆదేశాల మేరకు శుక్రవారం మండలం లోని మైలారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల మంజూరైన 35 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి సరనంపచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యాక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు

*మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:*



భవన నిర్మాణ రంగాల కార్మికుడు నేరేటి కుమారస్వామి కొండపర్తి గ్రామంలో జరిగే తన కూతురు ప్రవళిక దిలీప్‌ల వివాహ శుభకార్యానికి బిఎన్‌ఆర్‌కెఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మూలవీరా నర్సింహులు అధ్వర్యంలో జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి గ్రామ సర్పంచ్ రాజమణి బెన్సన్ కట్కూరు స్వామి పట్టణ శ్యామ్ అనిల్ కార్మికుల నాయకులు హజరై నూతన వధూవరులను అశీర్వాదించారు.

## విశ్వవిద్యాలయ అభివృద్ధిలో సహకరించండి..

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

విశ్వవిద్యాలయ అభివృద్ధిలో సహకరించండి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ రసాయనశాస్త్ర విభాగ 1980-82సంవత్సర పూర్వ విద్యార్థులతో మాట్లాడారు. క్యాంపస్‌లోని విభాగాలలో సౌకర్యాల పునరుద్దరణ, నూతన నిర్మాణాలకు పూర్వ విద్యార్థుల సంఘంనుంచి సహకరించాలని వైస్‌ఛాన్సలర్ కోరారు. ఈసందర్భంగా హాజరైన పూర్వ విద్యార్థులు తమ విభాగంలో ఉల్లాసంగా ఉత్సాహంగా గత స్మృతులను తలుచుకుంటు గడిపారు. విభాగ విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో విభాగ అధిపతి డాక్టర్ సవితా జ్యోత్స్న, ఆచార్య వాసుదేవరెడ్డి, విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

### అధికారులు, లబ్ధిదారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే చల్లా

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ఆత్మకూరు మండలం కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన భాదితులకు ప్రభుత్వం నుండి మంజూరు చేసిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నెలలోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండలో వారి నివాసంలో పంచాయతీరాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణానికి ఏర్పడుతున్న సమస్యలని లబ్ధిదారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో ఇండ్లను కోల్పోయిన బాధితులకు సీఎం కేసిఆర్ చొరవతో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణం చేయాలని లబ్ధిదారులకు కోరారు. అందుకు అనుగుణంగా అధికారుల చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఇంకా ఇల్లు నిర్మాణం ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యే వరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులకు ఆసరాగా ఉండాలని సూచించారు. నిర్మాణ స్థాయిని బట్టి బిల్లులు వెంటనే మంజూరు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఆత్మకూరుతో పాటు నియోజకవర్గంలో ఉన్న అర్హులందరికి డబుల్ బూడ్ రూమ్ ఇండ్లు విడుతల వారిగా మంజూరు చేస్తామని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసిఆర్ పరిపాలన సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపిపి సుధాకర్‌రెడ్డి, ఆర్‌డిఈ లింగారెడ్డి, ఏఈ నాయకులు లేతాకుల సంజీవరెడ్డి, పావని, రవీందర్, గట్ల భగవాన్‌రెడ్డు, బాషబోయిన సాగర్, ఎండి. అంకుస్, వీర్ల వెంకటరమణ తదితరులున్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కరించాలి

### - సీపీఎం హన్మకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: హనుమకొండ జిల్లా పరిధిలోని మున్సిపాలిటీ వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 ఉదయం 10 గంటలకు జీడబ్ల్యూఎంసీ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కన్వీనర్ బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ రోజు పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఉప్పలయ్య, అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత 10 రోజుల నుండి 63 టీమ్ ద్వారా 600 మందిపైగా కార్యకర్తలు, నాయకులు కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందని మా దృష్టికి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా సమ్మయ్యనగర్, ఇంజనీర్స్ కాలనీ, వాజ్పాయ్ కాలనీ, దీన్‌దయాల్‌నగర్, ప్రగతి నగర్, నాగేంద్రనగర్, సూర్జిత్ నగర్, పలివేల్పుల భగత్‌సింగ్ నగర్, పెద్దమ్మగడ్డ జ్యోతిబసునగర్ ఫేజ్-1, ఫేజ్-2, కోమాల్లకుంట, మడికొండ, యంఎస్‌నగర్ మొదలైన కాలనీలలో వర్షం వస్తే నీట మునుగుతున్నాయి. ఈ కాలనీలలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు కుమార్‌పల్లి మార్కెట్ నుండి గుడిబండల్ వాటర్ ట్యాంక్ వరకు రెవిన్యూ కాలనీ నుండి న్యూశాయంపేట వరకు, పలివేల్పుల దుర్గామాత నుండి పులివేల్పుల బ్రిడ్జి వరకు, బస్టాండ్ వద్ద మనుమాన్ టెంపుల్ నుండి న్యూశాయంపేట వరకు, మనుమాన్ టెంపుల్ నుండి అలంకార్ వరకు, ములుగు రోడ్డు కెనాల్ నుండి జ్యోతిబసు నగర్ అలంకార్ వరకు ములుగు రోడ్డు కెనాల్ నుండి జ్యోతిబసు నగర్ ఫేజ్ 2 వరకు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వెంటనే రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని, అనేక కాలనీలలో రోడ్లు సరిగ్గా లేవన్నారు. సమ్మయ్య నగర్ నుండి శ్యామలా గార్డెన్ వరకు డక్ అండ్ డ్రైన్ పనులను సంవత్సర కాలంగా నత్తనడకన నడుస్తున్న దానిని వేగవంతంగా పూర్తి చేసి 100 ఫీట్ల రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని రోడ్లకు ఇరువైపులా ఉన్న కుటుంబాలకు అస్థి పన్ను ట్రేడ్ లైసెన్స్‌లు నల్లా పన్నులను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరన్ననాయక్, జీ.రాములు, మంద సంపత్, డి.భాను,నాయక్, లేచేలా దీప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 40వ పెన్షనర్ల దినోత్సవం




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: 40వ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజిపేట రైల్వే పెన్షన్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కాజిపేట ప్యారడైస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు రైల్వే డిపార్టుమెంట్ వాళ్లు ఉద్యోగులకు రిటైర్మెంట్ అయిన అనంతరం రావాల్సిన బెనిఫిట్స్ విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని చీఫ్ విప్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ అపరమైన అనుభవంతో ఈ ప్రాంతానికి విశేష సేవలు అందించిన రైల్వే విశ్రాంత ఉద్యోగులకు 40వ పెన్షనర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాజీపేట ప్రాంతానికి, ఉద్యోగులకు, కార్మికులకు హక్కుగా రావాల్సిన ప్రయోజనాలను పొందేందుకు మీ అందరి సహాయసహాయకరాలు కావాలన్నారు. రైల్వే ముక్కలు ముక్కలుగా చేసి రైతులు పట్టాలు ఒక్కలికి, రైల్వే స్టేషన్లు మరొకరికి అమ్మేస్తూ ప్రభుత్వ ఖజానాను తమ దోస్తులైన ఆదానిలకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.

## నర్సరీలో మొక్కల ఎదుగుదలకు సూచనలు పాటించాలి..

### -యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్
### -రేగులగూడెంలో నర్సరీ పనుల పరిశీలన



మహముత్తారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని రేగులగూడెంలో మహముత్తారం యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్ శనివారం నర్సరీ పనులను పరిశీలించారు. నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్, సెగ్రిగేషన్ షెడ్డులను సందర్శించి నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్‌లో ఎరువు, ఇసుక, ఎర్రమట్టి తగినంతగా నింపడం వలన మొక్కలు తొందరగా ఎదుగుదలకు వస్తాయని కూలీలకు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గణపాక కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన చీఫ్‌విప్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల లబ్ధిదారులకు పది లక్షల విలువగల 19 సీఎం సహాయనిధి చెక్కులను సర్క్యూట్ గెస్ట్‌హౌస్‌లో స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయి దవాఖానాలు తీర్చిదిద్ది వైద్యానికి ప్రజలకు మరింత చెరువ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రం వచ్చాక నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయలను అనారోగ్యానికి గురై ఆర్థికంగా కుదేలైన కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. రాభోయే రోజుల్లో మన ఓరుగల్లు నగరంలో అధునాతన సదుపాయాలతో కూడిన రెండు వేల పడకల సూపర్‌స్పెషాలిటీ దవాఖానను రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా నిర్మిస్తుందని అది పూర్తియితే పేదలకు వైద్య సౌదాగా ఆవిర్భవిస్తుందని చీఫ్‌విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి రంజిత్‌రావు, సోదా కిరణ్, గుంటి రజిత, శ్రీనివాస్, మామిండ్ల రాజు, ఎనుగుల మానస, రాంప్రసాద్, ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్లు, తాడిశెట్టి విద్యాసాగర్, జోరిక రమేషన, బిఆర్‌ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు నలుబోల సతీష్, అబ్దుల్ కుద్దుస్, పలు డివిజన్ల అద్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయానికి పెండింగ్ విరాళాలు విడుదల చేయాలి




ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త : కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ శనివారం హైదరాబాద్‌లోని ఐఐసీటీలో విశ్వవిద్యాలయాల విరాళాల సంఘ చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్‌తో జరిగిన తెలంగాణ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్‌ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మరిన్ని నిధులను కాకతీయ విశ్వవిద్యాలయానికి అందచేయాలని, పెండింగ్‌లో ఉన్న విరాళాలను విడుదల చేయాలని, విద్యార్థినీల సంఖ్యపెరిగిన నేపథ్యంలో నూతన మహిళా వసతి గృహం అవసరాలకోసం నిధులు, జీఈఆర్ పెంపుదలకు బ్లేన్డెడ్ లెర్నింగ్‌ను ప్రోత్సాహనికి నిదులు, వివిధ ప్రాజెక్టులకు నిధుల కొరకు సహకరించాలని, నూతనంగా విశ్వవిద్యాలయం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, నిర్మాణాలకు సహకరించాలని వైస్‌చాన్సలర్ విశ్వవిద్యాలయాల విరాళాల సంఘ చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్‌ను కోరారు.




## నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త
మండలంలోని పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన సుంకరి చిన్న నర్సయ్య(చిరంజీవి) భాగ్య, దంపతుల కూతురు సంగీత(శ్రావణి) శ్రావణ్‌కుమార్ నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య, చెన్నారావుపేట మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, మండల యువ నాయకులు, ఎన్ఆర్ఐ కంది కృష్ణచైతన్యరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు రఫీ, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు కల్లెపెల్లి సురేష్, నెక్కొండ మండల అధ్యక్షుడు ఈదునూరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాషీర్, మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి, దుగ్గొండి మండల ఎస్సీ సెల్ నాయకులు గోరకటి రాజ్‌కుమార్, యాదగిరి, సదిరం రాజు, సుంకరి రాజు, సుంకరి సన్నీ, రాకేష్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి పాటపడాలి



దుగ్గొండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త
పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని ప్రధానోపాధ్యా యుడు ప్రవీణ కుమార్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఉపాధ్యా యులు సిలబస్ అయ్యే విధంగా నిరంతరం కృషి చేయాలన్నారు. విదా ్యర్థుల హాజరు శాతం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలను భలోపేతం చేసే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు లీలావతి, వెంకన్న, వీరభద్రయ్య, జనార్ధన్, ఐలయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు యాదగిరి కర్ణాకర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవని ఆశ్రమంలో వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు



నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త
పట్టణంలో సంజీవని ఆశ్రమంలో వైఎస్ షర్మిల జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఒక క్వింటా బియ్యాన్ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వరంగల్ హన్మకొండ జిల్లాల అధ్యక్షులు నాడెం శాంతికుమార్, గిరిగాని చంద్రమౌళి, జిల్లా కమిటీ మెంబర్ జిల్లాపెల్లి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తక్షణమే చేపట్టాలి



నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తక్షణమే చేపట్టాలని ఈ నెల 23న ఛలో కలెక్టర్ ముట్టడి విజయవంతం చేయాలని దళితరత్న కల్లేపెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్ట్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ సెంటర్లో ఎం.ఎస్.పి.(డి పి ఆర్ పి ఎస్) ప్రతినిధుల ధర్నా కార్యక్రమం నిర్దేశించి దళితరత్న కల్లేపెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి దళితరత్న అంది రవి డిపిఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు ధర్నా ఉద్దేవించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఈ నెల 23న కలెక్టర్ కార్యాలయం విజయవంతం చేయండి. వరంగల్ జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ ప్రతినిధులకు ప్రజా సంఘాలకు దళిత ప్రజా సంఘాలు విజ్ఞప్తి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకై ఎమ్మార్పిఎస్ ఎంఎస్పి పార్టీ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా ఉద్యమం జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం ఆ ప్రకటణ మేనిఫెస్టోలకే పరిమితమైందన్నారు. 23న వరంగల్ జిల్లా కార్యాలయం ముట్టడి, 28న చలో ఢిల్లీ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సజలగాం రమేష్, డిపిఆర్‌పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్‌పి పార్టీ అంబేద్కర్ నగర అధ్యక్షులు మునిగె యాకూబ్, పార్టీ ప్రతినిధులు వేల్పు గొండ మాదాసి బాబు, గుండేటి వీరేషం, కొలకలూరు నిరంజన్, శ్రీనివాసచారి, మాతంగి బాబు, సంఘం ప్రతినిధులు దామెర సుధాకర్, ఉప్పన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి సత్తాచాటిన జయముఖి విద్యార్థులు



చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త
పలు రకాల ఆన్‌లైన్ పోటీ పరీక్షలతో పాటు, క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో సైతం స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. కళాశాలకు చెందిన ఐఈఈఈ విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఈఈఈ గ్లోబల్ ఫజిలేర్ చాలెంజ్ 2022 కార్యక్రమంలో ప్రపంచ దేశాల విద్యార్థులతో ధీటా పాల్గొన్నారు. ఈ కాంటెస్ట్‌లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటుకోవడంతో వారిని శనివారం అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఐఈఈఈ విద్యార్థులకు ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇలా పోటీపడటం ఎంతో అభినందనీయమన్నారు. ఇదే పోటీతత్వంతో ముందుకు పడితే ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. ఇందులో భాగంగానే వివిధ దేశాల నుండి సుమారు 4వేల మంది అభ్యర్థులు పోటీల్లో పాల్గొనగా కళాశాలకు చెందిన విద్యార్థులు వరుసగా 6, 7, 9, 12, 14, 26, 32 ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులను ఈ స్థాయిలో రాణించడం పట్ల ఐఈఈఈ హెచ్‌వోడి రజినికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట విద్యుత్ డీఈ డా.హర్షి జాటోతు, డాక్టర్ లోకనాథరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హమీద్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజు కొనసాగిన నిరవదిక సమ్మె



నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణం యందు సివిల్ సప్లై గోదాం ప్రాంగణంలో డివిజన్ అధ్యక్షులు గడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంటో ఏకతాటిగా నిరవదిక సమ్మె కొనసాగుతుండగా రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు అర్ధనగ్నంగా సమ్మె కొనసాగించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ కార్మికుల కష్టాలు తప్పక గమణించాలని తగు న్యాయం చేయాలని అర్ధనగ్నంతో మోకాలుపై నిలబడ్డ కార్మికులకు గతంలో ఒప్పందం చేసుకున్న ప్రకారం క్వింటాకు 27 వేల రూపాయలు చెల్లించాలని చేసుకున్న ప్రకారం క్వింటాకు 27 వేల రూపాయలు చెల్లించాలని మట్టు కూలీ 1500 చెల్లించాలని, బోనస్ 7000 రూపాయలు ఇవ్వాలని, స్వీట్ ఆఫ్ బాక్స్‌కు 21000 చోల్లించాలని, హమాలీ కార్మికులకు ప్రభుత్వం నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము కార్మికుల కుటుంబాల గురించి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో కే. మల్లయ్య, కే. నరసింహ, మల్లయ్య, కే, కుమార్, టి.కుమార్, టి.వీరస్వామి, జి.కుమారస్వామి, ఆర్.సతీష్, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషి చేయాలి




-ప్రొఫేసర్ వీరస్వామి

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త
ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని కోసం నిరంతరం కృషి చేయాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ ప్రొఫేసర్ డా.కే. వీరస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని ఆచార్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరస్వామి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి చేరుతారని ఒక ప్రణాళిక బద్దమైన విధానంతో విద్యాభ్యాసన చేయాలన్నారు. తోటి విద్యార్థులతో కలిసి మెలిసి ఉంటూ విషయ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థుల విద్యాభ్యసన కొనసాగించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జీజుల సాగర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 32వ రోజు కొనసాగిన మండల పూజా మహోత్సవం



నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త
శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 32వ రోజుకు మండల పూజా మహోత్సవం మహాఅన్నదాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవునూరి అంజయ్య లక్ష్మి దంపతులు పాల్గొని రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని క్షేమాన్ని కోరుతూ ఆలయంలో చైర్మన్ చేతుల మీదుగా బహూకరించిన నూతన వస్త్రాలను ధరించి అయ్యప్ప విగ్రహానికి పాలు, పెరుగు తేనే పంచామృతం చందనాభిషేకం బాస్మాభిషేకం, అభిషేకం చేసి స్వామిజిని అలంకార ప్రియుడిగా ఆలయ నిత్య అర్చకులు దేవీష్ విశ్ర పూజా విధానంలో ఘనంగా పూజలు నిర్వహించారు. బాల్నే సర్వేషం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, బీరం రవీందర్‌రెడ్డి, పుల్లూరి కపిల్‌స్వామిగౌడ్, దోమకుంట్ల సదానందం, నందయ్య, స్వామి, దొడ్డ వేణు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు చిరు కానుక ‘ కళ్యాణ లక్ష్మీ‘

ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మీ,షాదీ ముభారక్ పథకం ద్వారా వివాహానికి ఆర్ధిక సహాయం అ ందించే విధంగా ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారుజెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభాకర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఏటూర్‌నాగారం మండలానికి చెందిన 17మంది లబ్ధిదారులకు రూ. 17 లక్షల 272 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల భారంతగ్గి ందన్నారు. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్ధిక చేయూతగా సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశా ఎట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్లనిదులను సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్ గౌడ్, జాడి భోజారావు తదితరులన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

## ప్రెషర్స్‌డే వేడుకలలో ప్రిన్సిపల్ భగద్ధీత

ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశా లను రంగురంగుల పూలతో, ముగ్గులతో అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ భగద్ధీత మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యాక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యమంలో తాడ్వాయి ఎఫ్ఏసి ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, అశోక్ కుమార్, అధ్యాపకులు పవణ్ రాజ్, అనీల్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, వెంకటేష్, శంకర్, నరేష్, భిక్షం, ఉపేందర్, శ్వేత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

# నరకప్రయం.... ప్రయాణికుల ప్రాంగణం!!

**-అసౌకర్యలతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు**

**-పలు దఫాలుగా అధికారులకు చెప్పిన పట్టింపు ఏది ..?**

**-కంట్రోలర్‌ను నియమించకపోవడంతో లోపలకి రాని బస్సులు**

**-లక్షలు వెచ్చించి లక్షణ్ణంగా వదిలివేసారనే ఆరోపణ**

**-నిరుపయోగంగా మారిన మరుగుదోడ్లు**

తాడ్వాయి, ప్రభాతవార్త ::

ప్రయాణికుల కోసం నిర్మించిన ఆర్టిసీ బస్‌స్టాండ్ నరక ప్రయాణంగా మారింది అంటున్నారు. మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చిన ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండేందుకు ఉంచిన బస్‌స్టాండ్ ప్రాగణం అధ్వానంగా మారింది. మరమ్మత్తులు చేయించలేదు. ఎగువ



ప్రాంతం నుంచి బోర్ల నీటిని కొందరు ఇళ్ళ నుంచి వృధ్ధగా వదిలి వేస్తున్నారు. ఆ నీరంతా బస్ స్టాండ్ ప్రాంగణంలోకి వచ్చి నిల్వ చేరుతుంది. దీంతో బురదమయంగా మారుతుందని అంటున్నారు. గుంటలు గుంటలుగా ప్రాంగణం అంతా మరీ అధ్వనంగా మారుతుంది. ప్రయాణికులు నడవలేని విధంగా నరకప్రాయంగా అయ్యింది. ఈ విషయాన్ని ఆర్టిసీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం మండల కేంద్రంలోని అభివృద్ధి అధికారులైన పట్టించుకుని బస్‌స్టాండ్ ప్రాంగణంలోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదీ ఇలా ఉండగా ఆర్టీసీ కంట్రోలర్‌ను నియమించకపోవడంతో హన్మకొండ నుంచి మంగపేట, ఏటూరునాగారం, భద్రాచలం, రాజమండ్రి, వెంకటాపురం వెళ్ళే బస్సులు బస్ స్టాండ్ లోపలికి రాకుండా పోతున్నాయి. బస్సుల కోసం బస్ స్టాండ్‌లో వేచి ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కంట్రోలర్‌ను నియమించి నట్లయితే బస్సులు లోపలికి వచ్చే విధంగా నియంత్రణ చేస్తారు. ప్రయాణి కులకు సౌకర్యంగా ఉంటుంది. లక్షలాది రూపాయలను వెచ్చించి బస్ స్టాండ్‌ను నిర్మించి పట్టించుకోక పోవడంతో ఆర్టిసీ ఉన్నత అధికారులు లక్షణ్ణంగా వదిలి వేసారనే ఆరోపణలు వస్తున్నాయి. బస్‌స్టాండ్‌లో మరుగు దొడ్లను వాడకంలోకి తేవాలని విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని బస్ స్టాండ్ ప్రాంతం శుభ్రం చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీతక్క

## ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## కొనుగోలు కేంద్రాలపై అధికారుల నిర్లక్ష్యం

## మహిళలు ఆర్ధికంగా ఎదగాలి. ఎమ్మెల్యే సీతక్క

మంగపేట డిశంబర్17, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాని సీతక్క డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికే గత నెలలోనే అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇచ్చి కేవలం కమలాపురం ఐకేపీ కొనుగోలు కేంద్రానికి అనుమతులు ఇవ్వలేదని ఈవిధంగా ఇబ్బందులకు గురి చేస్తే మహిళలు ఏవిధంగా కొనుగోలు చేస్తారని సీతక్క ప్రశ్నించారు.

గత 4సంవత్సరాలుగా కమలాపురం ఐకేపీ కేంద్రానికి అధికారులు అనుమతులను ఆలస్యంగా ఎందుకు ఇస్తున్నారు. ప్రతీ సారీ నేను అధికారులకు అనేక సార్లు ఫోన్ చేసి గొడవ పెడితేనే అనుమతులు ఇస్తున్నారని ఎందుకు అధికారులకు మహిళల పట్ల ఇంత ధారుణంగా వ్యవహరిస్తున్నారని సీతక్క ప్రశ్నించారు. ఐకేపీకి అనుమతులు ఇస్తేనే మహిళలు ఆర్ధికంగా ఎదుగుతారని సీతక్క అన్నారు. గత నెల రోజులుగా ధాన్యాన్ని తరలిస్తున్నా రైతులకు అక్కౌంట్‌లలో డబ్బులు పడటం లేదని ప్రభుత్వం 48గంటలో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం 48రోజులైనా రైతులకు ధాన్యం డబ్బులు అందడం లేదని సీతక్క విమర్శించారు. ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను గాలికి వదిలేశారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువైందని సీతక్క విమర్శించారు.

**బాదిత కుటుంబాలను పరామర్శించిన సీతక్క.**

---

మంగపేట మండలంలోని భోరునర్సాపురం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మూగల బుచ్చయ్య, కాపుల పుల్లమ్మ స్వర్గస్తులైనారు వారి కుటుంబాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. వారి సరిస్థితి తెలుసుకుని వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

**మానవత్వం చాటుకున్న సీతక్క.**

---

మంగపేట మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన సీతక్క తిరిగి వెళ్ళుతున్న క్రమంలో మల్లూరు చుంచుపల్లి గ్రామాల మధ్య ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్ళుతూ ప్రమాధవ శాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడటంతో వారికి తీవ్ర గాయాలు కావడంతో వారిని గమనించిన సీతక్క వాహనాన్ని ఆపి వారిని వారికి తగిలిన గాయాలను పరిశీలించారు. గాయాలి తీవ్రంగా తగలడంతో ఆమె వాహనంలోనే మంగపేట ప్రభుత్వ వైధ్యశాలకు తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి సురేందర్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహాబూబ్‌ఖాన్, యూత్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టరుశెట్టి గౌతంకుమార్, కమలాపురం గ్రామ కమిటీ అధ ్యక్షులు వేమా రవి, చింతా పున్నారావు, బండారి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, కొంకతి సాంబశివరావు, కిసాన్‌సెల్ అధ్యక్షులు చౌళం వెంకటేశ్వర్లు, ఎస్టీసెల్ మండల అధ ్యక్షులు చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, యూత్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్, పీఎసిఎస్ డైరెక్టర్ బాలక్రిష్ణ, కారుబోతుల నర్సయ్య, చింతా సంపత్, తాలూకా సంపత్,







## ట్రాన్స్‌కో ఏడిని సస్పెండ్ చేసి..ఏఈ పోస్టును భర్తీ చేయాలి

### మండల సభలో సభ్యుల డిమాండ్

### నేలపై కూర్చుని నిరసన

### మండల అభివృద్ధి సమన్వయంతో పని చేయాలి..

### చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్

**చిట్యాల, ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశాఇకి నిత్యం గైర్హాజరవుతూ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చిట్యాల ట్రాన్స్‌కో ఏడిని సస్పెండ్ చేస్తూ, మండలంలో ఖాళీ ఉన్న ఈ పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సభ్యులు ఏకంగా నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాయలంలో ఎంపిపి దావు వినోద అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ గొర్రె సాగర్ హజరు కాగా తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రామయ్యలు హజరయ్యారు. సమావేశానికి ముందు విద్య, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, ఐకేపి, పశుసంవర్ధక శాఖలాంటి పలు శాఖలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో ప్రస్తావించిన విద్యుత్ సమస్యలు అలాగే పెండింగ్‌లో ఉన్నాయని, గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా పేరుకుపోయాయని మండిపడుతూ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, అందుకుతండా సర్పంచ్ సిద్ధంకి భాస్కర్‌లు మండిపడ్డారు. మూడు మూసాలకు ఒకసారి జరిగే సమీక్ష సమావేశానికి ట్రాన్స్‌కో అధికారులు ఎందుకు రావడం లేదని ఆగ్రహించి సమావేశ గదిలో నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన జెడ్పీటీసీ సాగర్ అదనపు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఈపోస్టును భర్తీ చేయాలని కోరారు. చెంచుల భూముల వ్యవహరంలో తాసీల్దార్ నివేదిక ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని బావుసింగ్‌పల్లి సర్పంచ్ దామరబోయిన నారాయణ రావు సభ దృష్టికి తీసుకెళ్లారు. చింతకుంటరామయ్యపల్లిలో లబ్దిదారులకు మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. చింతకుంటరామయ్యపల్లిలో లబ్దిదారులకు మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచిచన ఎలాంటి స్పందన లేకపోవడంలో ఆంతర్యం ఏమిటని సర్పంచ్ ముఖిరాల మధు వంశీకృష్ణ సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈవిషయమై అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకనోవడంలో మండిపడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని జెడ్పీటీసీ సాగర్ అన్నారు. సర్వసభ్య సమావేశంలో చర్చించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్వసభ్య సమావేశంలో చర్చించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### తూతుమంత్రంగా సాగిన మండల సభ..సభ్యుల అసహనం

సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వల్ప సంఖ్యలు పాల్గొనడంతో మండల సభ తూతూ మంత్రంగా సాగింది. సభ్యులు మూడు మాసాలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి హజరైన ప్రజా ప్రతినిధులు అసహనానికి గురయ్యారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఏఈ రవి కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అనిల్, ఎంఈఓ రఘుపతి, ఇంఆచర్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం మంజుల, సిడిఓ అవంతి, పశుసంవర్ధక శాఖ అధికారిణీ మహతి, వివిధ శాఖల అధికారులు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.






## రేషన్‌షాపును తనిఖీచేసిన జిల్లా కలెక్టర్



**జనగామ రూరల్, డిసెంబరు17 ప్రభాతవార్త :** సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జనగామ మండలం అడవికేశ్వాపూర్ గ్రామంలోని రేషన్‌షాపును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేసి వినియోగదారులకు అందుతున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని ఆయన అన్నారు. రేషన్‌దుకాణాలలో నిబంధనల ప్రకారం అన్ని ఉన్నాయా అని తెలుసుకున్నారు. బయోమెట్రిక్, ఐరిష్, మాస్టర్‌స్టాకన వివరాలను సంబంధిత డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల పౌరసేవల చార్టును పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా సివిల్‌సప్లయ్ అధికారిణి ఎం.రోజారాణి, రేషన్‌షాపు డీలర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే



**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు17 ప్రభాతవార్త :** నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశల మేరకు సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న కరీనంగర్ టీమ్ 20మంది క్రీడాకారులకు తాటికొండ రాజన్నసేన అధ్యక్షులు, స్టేషన్‌గన్‌పూర్ సోషల్‌మీడియా కన్వీనర్ రంగురమేష్‌గౌడ్ టీషర్ట్స్ అందచేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్య గతంలో డిప్యూటీ సీఎగా చేసినప్పుడు రాష్ట్రంలోని ప్రతీ క్రీడాకారునికి ప్రోత్సాహం ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తితో నిరుపేద నరకీడాకారులకు చేయూత ఇవ్వడానికి రాజన్నసేన తరుపున టీషర్టులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కోచ్ వెంకటేశ్, మేనేజర్ అశోక్, గుగులోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలసభలో అధికార సభ్యులమధ్య వాగ్వావాదం

**రఘునాథపల్లి, డిసెంబరు17 ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశంలో అధికార బీఆర్ఎస్ ఎంపీటీసీ, సర్పంచ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో జరిగిన మండలసభ ఎంపీపీ మేకల వరలక్ష్మీ అధ్యక్షతన జరుగగా అధికారులు గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో మేకలగట్టు ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ తనపై తహసీల్దార్‌కు అక్రమ కేసు బనాయించి తన వారసత్వ భూమిని ఇతరుల పేరుమీద బలవంతంగా మార్పిడి చేయించాడని ఇట్టి విషయంపై నేను నిలదీస్తానని ముందే పసిగట్టి సభకు గైర్హాజరయ్యారని మాట్లాడుతుండగా ఇంతలో స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ కల్పించుకుని వ్యక్తిగత విషయాలను సభలో మాట్లాడవద్దని వారించారు. ఈక్రమంలో భిక్షపతి నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ శివకుమార్ ప్రజాసమసనయలపై మాట్లాడాలని తహసీల్దార్ తరుున తాను వకాల్తా పుచ్చుకోవడం ఏమిటని ఘాటుగా స్పందించారు. ఇదేవిషయమై ఇరువురి మధ్య కొంతమేర గలాటా జరిగింది. దీంతో ఎంపీపీ, ఎంపీడీవో కల్పించుకుని ఇరువురిని శాంతింప చేశారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్‌కి తహసీల్దార్ వెళ్లాడని తెలిపారు.

**తూతూమంత్రంగా మండలసభ..:**

గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు మూడునెలలకోమారు నిర్వహించే రఘునాథపల్లి మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు గాలికొదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాయ్ బిస్కెట్ కోసమే అన్నట్లు తూతూమంత్రంగా జరిగింది. యాసంగి పంటకు తరుచూ కరెంట్‌పోతే పొలాలు ఎలా దున్నాలి, రోజుకు పదిసార్లు ట్రిప్పవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని విద్యుత్ ఏఈ రాహుల్‌ను పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిలదీశారు. పంచాయతీల తీర్మాణాలు లేకుండా గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు రెడ్కో సంస్థకు అనుమతులు ఎలా ఇచ్చారని సర్పంచ్ పోకల శివకుమార్ ప్రశ్నించారు. ఇందుకు అది స్టేట్‌పాలసీ అని తాము ఏమీచేయలేమని ఎంఈపడీవో వెంకటేశ్వర్లు వివరించారు. బస్టాండ్ వద్ద సులభ్ కాంప్లెకన్స కోసం రూ.40వేలు డీడీ చెల్లించి యేడాది గడిచినా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హాషీం, ఎంపీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్, విద్యుత్ ఏఈ రాహులన, వైస్ ఎంపీపీ రంగమ్మ, ఎంపీటీసీలు పేర్ని ఉష, రచ్చ సోమనాథ్, సర్పంచ్‌లు వెంకట్‌నాయక్, భాను సూర్య, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.






## కాయకష్టం చేసే కార్మికులకు అండగా నిలబడాలి

### రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:** శ్రమనే నమ్ముకొని కాయ కష్టం చేస్తూ ఒక్క వైపు కుటుంబాన్ని పోషించుకుంటూ మరో వైపు తన హక్కుల కోసం సంక్షేమ పథకాల లబ్ది కోసం అహర్నశలు అలసట లేకుండా ముందుకు నడుస్తున్న బిఎన్‌ఆర్ఎకెఎస్ సంఘ కార్మికులకు జిల్లా లోని పటువురు అండగా నిలబడాలని కార్మికుల కు చేరువై సమస్యల పరిష్కారణికై చర్చించుకొవడానికి వేదిక లాంటిది రాష్ట్ర స్దాయి లో ఒక భవన నిర్మాణం తలపెట్టిన సందర్బంగా ఆర్దిక సహాయం అందివాల్సిందిగా బిఎన్‌ఆర్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి కోరారు. ఈ సందర్బంగా బిఎన్‌ఆర్‌కెఎస్ సంఘ రాష్ట్ర భవన నిర్మాణానికి కాజిపేట మండల రైతు బందు సమితి కో ఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి పది వెయ్యిల రూపాయల ఆర్దిక సహాయం చేసినందను అతనికి పంకెర్ల కుమారప్వామి కృతజ్ఞతలు తెలుపూతూ కార్మికుల కోసం పలువురు ముందుకు రావాలని విజ్ఞాన్యాప్తి చేస్తూ కోరారు.



## పాఠశాలకు కుర్చీల వితరణ

## దాతలు ముందుకు రావాలి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17:** మండలంలోని దామెర గ్రామానికి చెందిన చీకటి రమేష్ ఆరు కుర్చీలు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు ఆరు కుర్చీలను బహుకరించారు. ఈ సందర్బంగా పాఠశాల చైర్మెన్ సాతురి కిష్టయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. అదేవిధంగా పాఠశాలకు కుర్చీలు అందచేసిన చేసిన రమేష్ కు దన్యావాదాలు తెలుపుతూ అలాగే విద్యార్థులకు స్కూలు షూలు గుర్తింపు కార్డ్ బెల్ట్ లు కోసం ఎవరైనా దాతలు ముందుకు రావాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉన్నప్పటికీ పాఠశాల యాజ్యమాన్యం ప్రత్యేకంగా విద్యార్దులకు ఆంగ్ల బోధన కోసం ఒక్క ప్రైవేట్ టీచర్‌కూగా ఏర్పాటు చేయునట్లు వారు తెలిపారు. గ్రామస్దులు ఎన్ ఆర్ ఐలు ఇతర దాతలు విద్యార్దుల కోసం సహాయం అందించాలని పేరెంట్స్ సమావేశములో చెర్మేన్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాల్మన్ రాజ్ అధ్యాపకులు శ్రీనివాస్ దాత చీకటి రమేష్ భాస్కర్ విద్యార్దులు తల్లిదండ్రులు ఉన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తూర్పు ఎమ్మెల్యే

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంప్ కార్యాల యంలో వారి చేతుల మీదుగా శ్రీ బాలాజీ రెస్టారెండ్ 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కొత్త సంవత్సరంలో మంచి ఆరోగ్యం, సుఖ సంతోషాలతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని అందరి సహకారంతో ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. శ్రీ బాలాజీ రెస్టారెంట్ యజమాని లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, పల్లం పద్మ రవి, భోగి సువర్ణ సురేష్, వస్కుల బాబు, మూషిక బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ బాబు,



గోరంట్ల రాజు, పోచమ్మమైదాన్ ముస్లీం యూత్, పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలి

## చైల్డ్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాలడుగుల సురేందర్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17:**

ప్రభాతవార్త ఎల్కతుర్తి మండలం కేంద్రం లోఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థిని అర్చన జ్యోతి 6వ తరగతి అశ్విత 8వ తరగతి చదువుకుంటున్న విద్యార్థినీలకు చేయూతను అందించినట్లు సేవా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ తెలిపారు. విద్యార్థినీల చదువులకు కావలసిన స్టడీమెటీరీయల్ హెల్త్ కిట్స్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫోరంఫర్ చైల్డ్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాలడుగుల సురేందర్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థినీలకు ఉద్దేశించు మాట్లాడుతూ విద్యార్థిదశలో ఉన్నప్పుడే జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని అందుకు పూర్తిగా చదువుపైనే దృష్టి సారించాలని ప్రస్తుతం సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల జాగ్రత్తలు ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రాధానోపాధ్యాయురాలు శ్రీమతి అనితదేవి మాట్లాడుతూ ఇద్దరు అనాధ విద్యార్థీనీల కొరకు చదువుకు సంబంధించిన నోటుపుస్తకాలను హెల్త్ కిట్స్ అందించిన సంస్థ సభ్యులందరికి పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు. పేద విద్యార్థులకు దాతలు ముందుకు రావాలని ఈ




సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు గండి ఆనందం ప్రధాన కార్యదర్శి అయిత ఉషాబాస్కర్ కోశాధికారి ప్రదీప్ సహాయ కార్యదర్శి రోకుల లక్ష్మి జగన్ సభ్యులు దూలం సందీప్ పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి పార్టీ హుస్నాబాద్ అధ్వర్యంలో కోటి సంతకాల స్వీకరణ



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17:**

మండల కేంద్రంలో భహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో కోటి సంతకాల సేకరణ నిర్వహించామని సిద్దిపేట జిల్లా ఇంచార్జి దేగల వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1931 లో నిలిపివేసిన ఓబీసీ జనాభా లెక్కింపు తిరిగి ప్రారంభించాలని రాజ్యాంగ వ్యతిరేకమైన ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను పున: సమీక్షించాలని డిమాండ్ చేశారు. దీనికి మద్దతుగా వివిధ పార్టీ నాయకులు విద్యార్థులు యువకులు మహిళలు పాల్గొని కోటి సంతకాల స్వీకరణ తో మద్దతు తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి నీరజ నియోజకవర్గ కార్యదర్శి కలకోటి వెంకన్న ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మేకల సంపత్ బీఎస్పి నాయకులు ఎర్ర ప్రకాష్ మేకల అనిల్ జన్ను సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

## -సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఇండ్లు లేని నిరుపేదల గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న నిర్వహించనున్న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్‌మియా పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ మండలం నిమ్మాయ చెరువు గుడిసె వాసులు జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి బుస్స రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా హాజరై మాట్లాడుతూ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు హాజరుకానున్నారని సీఎం కేసీఆర్ గతంలో వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా గుడిసెలు వేసుకున్న నిరుపేద ప్రజలందరికీ పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు కట్టిస్తామని చెప్పి మాట తప్పారని, అధికారంలోకి రాకముందు కల్లబోల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డబుల్‌బెడ్‌రూం ఇల్లు నిర్మాణం, నిరుపేదలకు జీఓ 58 అమలు చేసి 60 గజాల స్థలాన్ని వెంటనే కేటాయించిన పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూపంపిణీ చేయడంలో పూర్తిగా




విఫలం చెందినందునే మరల సీపీఐ భూపోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అక్రమంగా రియల్ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిపై కేసీఆర్ కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, గుండె బద్రి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జన్ను రవి, యండి అక్బర్ పాషా, పరికిరాల రమేష్, బూజుగుండ్ల రమేష్, తాళ్లపల్లి రాహేల, హన్మకొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు కండె నర్సయ్య, వరంగల్ మండల సమితి సభ్యులు ఎల్ దస్రూ, సుధీర్, వెంకన్న అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ ప్రారంభం



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17:**

హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామ నందు నిరుపేద మహిళలకు మగ్గం వర్క్ ట్రైనింగ్ 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఎఫ్.ఎం.ఎం సాంఘిక సేవా సమితి హసనపర్తి మండలం కో ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ అంగన్వాడి టీచర్ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ క్రైమ్ ఏసిపి పి.డేవిడ్ రాజు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైమ్ ఏసిపి మాట్లాడుతూ మహిళలందరూ శిక్షణ నేర్చుకొని స్వయం ఉపాధి పొంది మహిళా సాధికారతను సాధించాలని ఎవరి కాళ్ళ మీద వారు నిలబడాలని అన్నారు. ఏ అడ్డంకులు లేకుండా సమ సమాజం కోసం పాటుపడాలని స్త్రి శక్తిని బలోపేతం చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని వంగపాడు గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ మగ్గం వర్క్ శిక్షణ పూర్తి చేయాలని స్త్రిలకు మహిళలకు సూచించారు. సాంఘీక సేవా సమితికి అన్ని వేళల సహయ సహకారలు అందించుటకు ముందుటారని వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎం,ఎం సాంఘిక సేవా సమితి డైరెక్టర్ రెజీనా చిన్నప్ప, జిల్లా ప్రజేక్టు కో ఆర్డినేటర్ఎర్ర శ్రీకాంత్, ఫైన్షాయల్ మేనేజర్ అజయ్ కుమార్, కమ్యూనిటిలీడర్ ముస్కు దేవేందర్, శిక్షణ తరగతులు ట్రైనర్ ఝాన్సి రాణి, రాజ్యలక్ష్మి గ్రామ స్త్రీలు మహిళలు తదితరులు పాలోన్నారు.

## సిఐటియూ రాష్ట్ర మహసభలను జేయప్రదం చెయ్యండి

**జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి**



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:**

ఖిలా వరంగల్ మండలం ఉర్సు గుట్ట సిఐటియూ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ సమావేశం సిఐటియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం.సాగర్ అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 21న సిద్ధిపేటలో జరిగే రాష్ట్ర మహసభలకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుబారం మోపుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తుందని అన్నారు. రైతు వ్యతిరేక కార్మిక చట్టాలను మార్చి ఉత్పత్తి శక్తులకు తీరని అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రజవ్యతిరేక విధానాలు ఎండగట్టి బుద్ధి చెప్పి ఏవిధంగా గద్దె దించాలే కోణం తో పాటు హక్కుల సాధనకై ఏలా పోరు చేయాలనే అంశాల పై పలు విషయాలపై రూపకల్పన చేయాడానికి ఈ మహసభ నడుస్తుంది కావున అధిక సంఖ్యలో తరలి రావాలని రామస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ ఇనుముల శ్రీనివాస్ ఎండి మహిబెబ్‌పాషా సింగారపు బాబు తుమ్మల సింబయ్య జన్ను ప్రకాష్ రాజేశ్వరి అక్కినపెల్లి యాదగిరి మీర్ సాజియా కె రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## సీఐటీయు రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

***పాలకుర్తి, డిసెంబరు17 ప్రభాతవార్త :***

ఈనెల 21,22,23తేదీలలో సిద్దిపేట లో జరుగనున్న సీఐటీయు నాల్గవ రాష్ట్ర మహాసభలను సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా




ఉపాధ్యక్షుడు సోమన్న హాజరై మాట్లాడుతూ కార్మిక ఉద్యమాలతో సీఐటీయును బలోపేతం చేయాలని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ బడాపెట్టుబడి దారులకు దోచిపెట్టాలని చూస్తున్నాయని తప్ప కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమంపై దృష్టిలేదన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు సామాజిక భద్రత చట్టం అమలు చేయాలని 50సంవత్సరాలు దాటిన కారినమకులకు ఆరువేల పెన్షన్ అందించాలన్నారు. సిద్దిపేటలో జరిగే మహాసభలను కార్మికులందరు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలోసోమయ్య, సమ్మయ్య, ఆంజనేయులు, పరమేష్, ఎండి.అబ్బాస్, ఎండి.మైబు, యాకయ్య, గుంషా పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీలోకి తమ్మడపల్లి వాసి

***జఫర్‌గడ్, డిసెంబరు17 ప్రభాతవార్త :***

మండలంలోని తమ్మడపల్లి (జి)కి చెందిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలో కేంద్ర కమిటీలోకి



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్శిటిలో సమాజశాస్త్రంలో పీహెచ్‌డి చేస్తు న్నాడు. వామపక్ష భావజాలం కలిగిన కుటుంబం నుంచి 2002లో ఎస్ఎఎ ్ఐలో జాయిన్ అయి వరంగల్ ఉద్యమంలో పనిచేశారు. పై చదువులకోసం ఉస్మానియా యూనివర్శిటీలో చేరి యూనివర్శిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికైనారు. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా తిరిగి రెండోసారి మూర్తి ఎన్నిక కావడంపట్ల యూనివర్శిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో బలమైన ఉద్యమాలను నిర్మించనున్నట్లు, యూనివర్శిటీలో ఎస్ఎఫ్ఐని చాంపియన్‌గా నిలబెడతానని అన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

***దేవరుప్పుల, డిసెంబరు17 ప్రభాతవార్త :***

మండలంలోని నూతన గ్రామపంచాయతీ ధర్మగడ్డతండా, ధరావత్ తండా గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు శనివారం ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం చెక్కులనుపంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మీ పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో గుగులోతు సునీత ఆంజనేయులు, సర్పంచ్ బానోతు గేమనాయక్, గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆకతాయిల వికృత చేష్టలకు ఓ నిండుప్రాణం బలి

***బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :***

మద్యం మత్తులో ఓ యువకుడు చేసిన బైక్ రైడింగ్ వికృతచేష్టలకు నిండుప్రాణం బలైన సంఘటన బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల శివారు బచ్చన్నపేట నుంచి ఆలేరు రహదారిలో శనివారం చోటుచేసుకుంది. బచ్చన్నపేట మండలంలో కొన్నె గ్రామానికి చెందిన పాతకోటి



లక్ష్మణ్(45)మండలకేంద్రంలో డెకరేషన్ పనిచేసుకుంటు నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఓ వివాహం డెకరేషన్ కుదుర్చుకున్న క్రమంలో శనివారం హైదరాబాద్‌కు వెళ్లిపూలను బచ్చన్నపేటకు తీసుకొస్తున్న క్రమంలో యాదాద్రి జిల్లా ఆలేరు మండలకేంద్రానికి చెందిన కుర్రం సాయి వివాహానికి



వచ్చి మండలకేంద్రంలో వైన్స్‌ల వద్ద మద్యం బాగాసేవించి పల్సర్ బైక్‌పై రాంగ్‌రూట్‌లో పోయి హైదరాబాద్ నుంచి వస్తున్న లక్ష్మణ్ బైక్‌ను ఢీకొనడంతో లక్ష్మణ్ కాలు పాదం ముక్కలై రోడ్డుపై పడిపోయి తలకు తీవ్రగాయాలయ్యాయి. లక్ష్మణ్‌ను జిల్లా చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలిస్తున్న క్రమంలో మార్గమధనయంలో మృతిచెందాడు. మృతుడికి భార్య దుర్గ, కుమార్తె కీర్తిత, కుమారుడు నిఖిల్ ఉన్నారు. రోజువారి కూలీపని చేసుకుని జీవనం సాగించే లక్ష్మణ్ రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందడంతో కుటుంబం రోడ్డునపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆలేరుకు చెందిన కుర్రం సాయి మద్యం సేవించి వైన్స్ షాపువద్దనే పలువురిని ఢీకొని పోయాడని అక్కడున్న వారు తెలుపగా, మద్యం మత్తులో చేసిన వికృత చేష్టలకు ఓ నిండుకుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నా..

### -ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

***స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు17 ప్రభాతవార్త :***

నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామ శివారు కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్‌జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన సందర్శించారు. క్రీడలు మూడవరోజుకు చేరిన సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా తాను 10గిరిజన తండాల గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.25లోలు మంజూరు అవుతాయని, జనగామ, హన్మకొండ, జిల్లాల కలెక్టర్లు టెండర్ ప్రక్రియ పూర్తిచేసి జీపీ భవనాల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాని, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లా నాయకులు కోతిరాములు, గాదెపాక సుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద క్రైస్తవులకు బట్టలు పంపిణీ..

***స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు17 ప్రభాతవార్త :***

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని నిర్మలమాత క్యాథలిక్ చర్చ్ ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద క్రైస్తవులకు ఇచ్చ ప్రేమవిందు అలాగే బట్టలు పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేట్ కట్‌చేసి బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ఫాదర్ తాటికొండ జోసెఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. క్రిస్మస్ అంటే ఇవ్వడం ఒక దగ్గర కలుసుకోవడం, దేవుని జన్మదిన వేడుకలుజరుపుకోవడం అని అన్నారు. అందులో భాగంగానే సీఎం కేసీఆర్ అన్నిమతాల పండుగలను గౌరవిస్తూ దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం రాష్ట్రంలోని రెండున్నర లక్షల నిరుపేద క్రైస్తవులకు బట్టలు పంపిణీ కార్యక్రమం ప్రేమవిందు ఇచ్చే కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలోని వేయిమంది నిరుపేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం, ప్రేమవిందు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీవో కృష్ణవేణి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీకందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, జఫర్‌గడ్‌జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సీఐ అల్లె రాఘవేందర్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఎప్పటికీ ప్రజల గుండెలలో నరేంద్రమోడీ

### - బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి

***బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :***

గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి ఎన్నికలలో ప్రజలు వరుసగా ఏడవసారి కూడా నరేంద్రమోడీ అధికారాన్నే కోరుకున్నారు. ఈ విజయం గుజరాత్ ప్రజలందరికే కాదు యావత్ దేశం మొత్తం బీజేపీ వైపు అడుగులు వేస్తుంది. ప్రజలు నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి లక్ష్యంగా అధికారాన్ని కోరకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన అవినీతిని ప్రజలు వరుసగా ప్రతీ ఒక్క రాష్ట్రంలో బీజేపీకి సపోర్టుగా నిలబడుతున్నారు. అలాగే తెలంగాణలో ప్రజలు కమలంవైపు అడుగులు వేస్తున్నారని వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, వెంకటేష్, నగేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, బీజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## అయ్యప్ప ధీక్షాపరులకు భిక్ష ఏర్పాటు చేసిన సిఐ

**-ఆలయంలో సిఐ రంజిత్ రావు దంపతుల ప్రత్యేక పూజలు**

**-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిఐకి ఘన సన్మానం**



**కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద దర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప ధీక్షాపరులకు అన్నదానం(భిక్ష)ను ఏర్పాటు చేశారు. అనంతరం సిఐ రంజిత్ రావును ఆలయ కమిటీ, అయ్యప్ప ధీక్షాపరులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉండాలంటే ఏమతమైన కానీ ఆధ్మాత్మికంగా ముందుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బచ్చు అశోక్ గుప్తా, పీచర రామకృష్ణ రావు, పెంద్యాల రంజిత్ కుమార్, జక్కు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ మహిళా కార్యదర్శి సుగుణను సన్మానించిన కొట్టె శ్రీహరి



**కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

టిపీసీసీ మహిళా విభాగం కార్యదర్శిగా నియామకమైన మాజీ జెడ్పీటీసీ అంగోత్ సుగుణను శనివారం కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధికార ప్రతినిధి, కాటారం వార్డు సభ్యులు కొట్టె శ్రీహరి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాటారం వార్డు సభ్యురాలు బెడిక గౌరమ్మ, కొట్టె జనర్ధాన్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బాసటగా వార్డు సభ్యులు



**మల్హర్‌రావు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన నల్లబెల్లి రాజయ్య ఇటీవల పక్షవాతంతో బాధ పడుతూ మృతి చెందగా మృతుని కుటుంబానికి తాడిచర్ల వార్డు సభ్యులు బాసటగా నిలిచారు. రాజయ్య భార్య లక్ష్మికి తాడిచర్ల గ్రామ 2వ వార్డు సభ్యులు బండి స్వామి, 4వ వార్డు సభ్యులు ఆకల సదానందం రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నాయకపోడ్ కులస్థుల అభివృద్ధి కోసమే గ్రామ కమిటీలు

**-జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం**

**-స్థంభంపల్లి(పికే), సింగారం గ్రామ కమిటీల**



**మహముత్తారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

నాయకపోడ్ కులస్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు, నాయక పోడ్ కులస్థులు ఐక్యంగా ఉండేందుకు గాను గ్రామ కమిటీలతో బలోపేతం చెందే అవకాశాలు ఉన్నా యని నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమ య్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, జిల్లా ఉపాధ్య క్షుడు బెల్లంకొండ పోచయ్యలు అన్నారు. ఈసందర్భంగా మహము త్తారం మండలంలోని స్థంభంపల్లి (పికే), సింగారం గ్రామ కమిటీలను శనివారం నియమించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాయకపోడ్ కులస్థుల సమస్యలను అనేక విధాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పోడు భూముల సమస్యలు, గొంత ెమ్మ గుట్ట జాతర తదితర సమస్య లపై జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యా ద పూర్వకంగా కలువడం జరిగిం దని పేర్కొన్నారు. ఈమేరకు వారు సానుకూలంగా స్పందించి త్వరలో నాయకపోడ్ జిల్లా కమిటీ ఆధ్వర్య ంలో సమావేశాన్ని నిర్వహించుకుం దామని తెలిపినట్లు ప్రకటించారు. కావున సమావేశంలో నాయకపోడ్ కులస్థుల సమస్యలు చర్చించుకున ేందుకు అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా నాయకులు సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

-స్థంభంపల్లి(పికే) గ్రామ కమిటీ అధ్యక్షునిగా కోడి గంగయ్య, ఉపాధ్యక్షునిగా గంప లస్మయ్య, ప్రధాన కార్యదర్శిగా చీపురు మాంతయ్య, సహాయ కార్యదర్శిగా చీపురు భాస్కర్, కోశాధికారిగా గుంటి శ్రీనివాస్, ప్రచార కార్యద ర్శిగా గుండపు చిన్నన్న, కార్యవర్గ సభ్యులుగా సూదుల ధనుంజయ్, గుండ్ల కిష్టయ్య, ఆర్క సత్యం, గంప లస్మయ్య, గంప సమ్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.-సింగారం గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎరినేని పెద్ద నర్స య్య, ఉపాధ్యక్షునిగా ఆకుల సారయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగిడి రాజేందర్, సహాయ కార్యదర్శిగా మేకల కిష్టయ్య, కోశాధికారిగా పెరుమాండ్ల కిష్టయ్య, ప్రచార కార్యదర్శిగా పల్లవేణి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా బెల్లంకొండ పెద్ద సమ్మయ్య, అల్లవేన దామో దర్, డబ్బ రాజు, కోడి లక్ష్మీ సమ్మ య్య, డబ్బ రంజిత్‌లను ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమాలలో డివిజన్ ప్రచార కార్యదర్శి బైరీ కొమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ బెల్లంకొండ లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బెల్లం కొండ సమ్మయ్య, ఊనేని మధూ కర్, నాయకపోడ్ పాల్గొన్నారు.

## భూనిర్వాసితులు సుధీర్ఘ పోరాటం వల్లే పిఎన్ నోటిఫికేషన్

**వెలువడిన నోటిఫికేషన్‌పై అపోహలు వద్దు**

**భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్**



**మల్హర్‌రావు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1కు 500మీటర్ల డేంజర్ జోన్ పరిధిలోని నివాస గృహల సేకరణకు భూనిర్వాసితుల సుధీర్ఘ పోరాటం వల్లే ఈనెల 14న పిఎన్ నోటిఫికేషన్ వెలువడిందని తాడిచర్ల కాపురం భూ నిర్వాసిఉతల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తాడిచర్లలోని పంచాయతీ కార్యాలయం ఆవ ఇలో భూనిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2010వ సంవత్సరం 12ఏండ్ల పాటు అనేక పోరాటాల ఫలితంగా 329.23 ఎకరాల్లోని సుమారు 2817ఇండ్లకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌చ ఆర్డీఓ కార్యాలయం నుంచి వారి కృషితో 159పేజీల పిఎన్ జాబితా జారీ చేసినట్లుగా తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు, నిర్వాసితుల పోరాటానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెలువడిన నోటిఫికేషన్‌పై ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దన్నారు. ఈనోటిఫికేషన్ ప్రభుత్వ ఆమోదితమని 2013భూసేకరణ చట్టం ప్రకారం నోటిఫికేషన్ వెలువడిన రెండు సంవత్సరాల వ్యవధిలో పరిహారం రానున్నట్లు తెలిపారు. జాబితాలో ప్రచురణ కానీ నిర్వాసితుల గృహాలు, చెట్లు, భూమి రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రెండు నెలల వ్యవధిలో భూపాలపల్లి ఆర్డీఓకు ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డేంజర్ జోన్ నిర్వాసితులందరికీ న్యాయం జరిగేలా భూనిర్వా సితుల కమిటీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల కమిటీ ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, సభ్యులు ఇందారపు చంద్రయ్య, కేసారపు చంద్రయ్య, అర్ని సత్యనారాయణ, బొబ్బిలి రాజయ్య, రావుల ఆంజనేయులు, ఇందారపు శివ కుమార్, రేపాల హరీష్, నాగేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఏ బృందం



**కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ ట్రైబెల్ వేల్ఫేర్ మేడిపల్లిలో గల బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ బృందం పరిశీలించారు. ఈసందర్భంగా పానల్ టీం హెడ్ కె.శ్రీనివాస్ అధ్యక్షతన, సబ్జెక్టు నిపుణులతో కూడిన బృందం, ఏసియంఓ రవీందర్ రెడ్డి, పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల ప్రగతి నివేదికలు, విద్యార్థుల ప్రగతి నివేదికలు, లెసన్ ప్లాన్, రిజిష్టర్‌లు, రికార్డులు, తరగతులు, కంప్యూటర్‌ల పనితీరును, ప్రయోగశాల, రిజిష్టర్‌లు, వంటశాల, భోజన సదుపాయాలు, స్టోర్ రూమ్, తనిఖీలు జరిపి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాల ప్రాంగణం, పరిశీలించిన తరువాత పాఠశాలకు 'ఏ' గ్రేడ్‌గా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏం.దివ్య శ్రీ, ఉపాధ్యాయ బృందం రమాదేవి, శిరీష, శైలజ, పూర్ణ చంద్రశేఖర్, రమ, రజిత, వీరన్న, సంపత్, రాజుకుమార్, సుదర్శన్, పురుషోత్తంలను ప్రశంసించారు.

## రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**-పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి**

**-గంగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని పిఏసిఎస్ ఛైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి అన్నారు. శనివారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో గంగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మన్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం మద్ధతు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్ధతు ధర పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, డైరెక్టర్‌లు ఐత కృష్ణవేణి, రైతులు కుడుదుల రాజబాపు, శంకరయ్య, రాజశేఖర్, మల్లయ్య, లచ్చిరెడ్డి, సోసైటీ సిబ్బంది పాల్గొన్నట్లు సిఈఓ ఎడ్ల సతీష్ తెలిపారు.

# బడా కార్పోరేట్లకు వత్తాసు పలుకుతున్న మోడీ సర్కార్

**భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

పేద ప్రజలకు ఉచితాలను రద్దు చేసిన మోడి సర్కార్ కార్పోరేట్లకు వత్తాసు పలుకుతూ రాయితీలను కల్పిస్తుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగయ్య మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చే రాయితీలను రద్దు చేసి బడా కార్పోరేట్ సంస్థలకు తలొగ్గి రాయితీలు కల్పించటం జరుగుతుందని అన్నారు. ఉచితంగా గ్యాస్, బియ్యం, నిత్యావసర సరుకులు, కరెంట్ ఇవ్వద్దనే నేపంతో పాలన సాగిస్తున్నారని, దేశంలోని 100 మందికి పైగా గుత్తేదారులకు రాయితీలను కల్పించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో పేదలకు అన్ని రకాలుగా ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి రాగానే అన్నింటిని మరచి అదాని, అంబాని వంటి వారికి మాత్రం వరాల జల్లు కురిపిస్తున్నారని విమర్శించారు. కోట్లాది రూపాయలను ప్రజా దనంను కొల్లగొట్టి ఇతర




దేశాలకు పారిపోయిన వారికి అనుగుణంగా చట్టాలను మార్చుతూ, సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కార్పోరేట్‌లకు అనుగుణంగా నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని, అదే విధంగా దేశంలోని పలు ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలతో నడుస్తుండగా అప్పనంగా ఇతర ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టడం కోసం కుట్రలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ప్రభుత్వ సంస్థ లేకుండా రానున్న రోజులలో ప్రవేట్ వ్యవస్థను తీసుకువచ్చేందుకు మోడి సర్కార్ ప్రయత్నాలు చేస్తుందని, రైతులకు సంబందించిన చట్టాలను సైతం మార్చగా వారి నుండి తీవ్ర వ్యతిరేకత రావటంతో తిరిగి మార్చటం జరిగిందని గుర్తు చేశారు. ఇదే విధంగా ఇతర రంగాలకు చెందిన వారు కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి తిరిగి వారి హక్కులను సాధించుకోవటం కోసం ముందుకు రావాలని కోరారు. నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం ఏ మాత్రం పనిచేయకుండా ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని, అంతేకాకుండా సామాన్యుడు బతకలేని విధంగా నిత్యావసర సరుకులతో పాటు గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను పలుమార్లు పెంచి పేద, మద్య తరగతి కుటుంబాల్లో చీకటి నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడచినా పేదలకు మాత్రం కడుపు నింపని ప్రభుత్వాలు వస్తున్నాయని, అన్ని రంగాల్లో విఫలమైనా బీజేపి ప్రభుత్వంకు వ్యతిరేకంగా అన్ని రంగాలకు చెందిన వారు ప్రతిఘటించాల్సిన అవసరం వచ్చిందని నాగయ్య గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా నాయకులు కంపేటి రాజయ్య, వెలిశెట్టి రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఉమాదేవి

భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పిట్ట ఉమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు ఇటివల హైదరాబాద్‌లో జరిగాయి. ఈ ఎన్నికకకు తెలంగాణ రాష్ట్రంకు చెందిన పద్మశాలీ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ ఎన్నిక కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటిపిపి)లో కెమికల్ విభాగంలో పనిచేస్తున్న పిట్ట ఉమాదేవి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీలో పిట్ట ఉమాదేవికి ప్రాతినిద్యం కల్పించటం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం అద్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల హరినాథ్, అసోసియేట్ అద్యక్షులు పాసికంటి రవికిరణ్, ఉపాద్యక్షులు బిట్ల రవితేజ, తాటిపాముల రాజేందర్, చిందం దయాకర్, సిజే సువర్ణ, సహాయ కార్యదర్శులు దాసి విశ్వనాథం, పేరాల రవి, తన్నిరు ప్రకాష్, శకుంతలదేవి, కోశాధికారి వంగ కుమారస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొలిపాక ప్రసాద్, తుల అనిల్, దుంప రాజు, బేతి వెంకటేశ్వర్లు, నామని రాణాప్రతాప్, డి అరుణ్‌కుమార్, ప్రచార కార్యదర్శి బత్తుల శ్రీనాద్, ఈసీ మెంబర్‌లు తాళ్ల భవనారుణి, అంకం సురేష్, ఆడేపు సంతోష్‌కుమార్, సిహెచ్ ప్రవీణ్‌కుమార్, బడుగు వెంకటేశం, కే స్వర్ణలత హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. కాగా రాష్ట్ర మాదేవి కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

**-విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం**

రేగొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజారాం అధ్యక్షతన వార్షిక సమావేశం సందర్భంగా మండలకేంద్రంలోని కేజిబివి విద్యార్థులకు 'పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర' అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. విదాయర్థి దశ నుంచే పిల్లలకు పర్యావరణ స్పృహను పెంపొందించాలని, అడవుల సంరక్షణ ఆవశ్యకతను గుర్తించాలని రిటైర్డ్ అటవీ అధికారి పురుషోత్తం కోరారు. రాష్ట్ర పార్యవరణ సబ్ కమిటీ కన్వీనర్ ధర్మ ప్రకాష్, మైనింగ్-పర్యావరణం అనే అంశంపై మాట్లాడుతూ..పర్యవరణాన్ని రక్షిస్తూనే సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రదర్శించిన మేజిక్‌లు, అందులోని మాయలు రహస్యాలు పిల్లలను ఆలోచింపజేశాయి. ఈకార్యక్రమంలో కార్యదర్శి బోట్ల కుమార్, రేగొండ మండల కన్వీనర్ మార్త రాజేందర్, కార్యదర్శి నరసింహా, సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ వేల్పుల రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్‌లో వైస్ ప్రసిడెంట్ లొల్లి

**పదవి కోసం పలువురు ప్రయత్నాలు**

**కులాల వారిగా సమీకరణలు**

**అధిష్టానం చుట్టూ ప్రదక్షిణలు**

**భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ పదవి కోసం పలువురు నాయకులు దక్కించుకోవటం కోసం పావులు కదుపుతున్నారు. వైస్ ప్రసిడెంట్ పదవి నాకు అంటే నాకు వస్తుందని, నాకు మాత్రమే యూనియన్‌ను నడిపే సత్తా ఉందని పేర్కొంటూ అప్పుడే పైరవీల జోరు సాగిస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలో గనులు, డిపార్ట్‌మెంట్‌లు, కార్మిక వాడలు, నలుగురు కార్మికులు ఒక్క చోట ఉన్న ప్రదేశంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జోరుగా సాగుతున్నది. అంతటితో ఆగకుండా కొంత మంది కులాల సమీకరణతో మాకు అంటే మాకు పదవిని కేటాయిస్తే రానున్న రోజులలో భూపాలపల్లి ఏరియాను దక్కించుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ విషయంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. పలు గ్రూప్‌లలో పోస్టింగ్‌లు పెడుతూ తమకు అంటే తమకు అని తమకు తామే పదవి వస్తుందని బ్రాంతి పడుతున్నారు. అంతటితో ఆగకుండా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్‌కు చెందిన కొంత మంది నాయకులు దళితులకు భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కేటాయించాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అద్యక్షురాలు కల్వకుంట్ల కవిత, యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వరంగల్ ఎంపి పి దయాకర్‌లను కలసి వినతి పత్రం అందజేసి వారంతా తమకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. మరి కొంత మంది మరో మాజీ వైస్ ప్రసిడెంట్‌కు పదవి ఇవ్వాలని మద్దతు కూడబెడుతున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో కొక్కుల తిరుపతి కొనసాగగా డిసెంబర్ మొదటి వారంలో అనారోగ్యంతో మృతి చెందగా అట్టి పోస్టు ఖాళీ అయింది. పోస్టు ఖాళీ అయి కొద్ది రోజులు గడిచినప్పటికి పదవిపై ఆశలు పెట్టుకున్న వారంతా అట్టి పదవిని సొంతం చేసుకునేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. కొక్కుల తిరుపతి మరణానంతరం ఖాళీ అయిన పదవిని యూనియన్‌కు చెందిన అధిష్టానంతో పాటు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సలహా మేరకు నియామకం జరిగే అవకాశముంది. అయినప్పటికి పదవి కోసం ఆశ పడుతున్న వారంతా ఎవరికి వారే తమ ప్రయత్నాలను సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా పనిచేసి భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సలహా మేరకు టీబీజీకేఎస్‌లో చేరిన రత్నం సమ్మిరెడ్డి, జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి తమ్ముడు రఘోత్తంరెడ్డి భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డికి అత్యంత సన్నిహితుడు కావటంతో వారి పేర్లు ప్రధానంగా వినపడుతున్నాయి. ధంగా ఎస్సీ వర్గానికి చెందిన గొడిప చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు, ఎస్టీ వర్గం నుండి ప్రేంసింగ్ పేర్లు ఉపాద్యక్ష పదవి రేసులో ఉన్నట్లు కార్మిక వర్గాల నుండి విశ్వసనీయంగా తెలిసింది. చివరికి ఆ పదవి ఎవరిని వరించనుందో వేచి చూద్దాం.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గృహ వసతి కల్పించటంలో యాజమాన్యం విఫలం

భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఏరియా కార్మికులకు గృహ వసతి కల్పించటంలో పూర్తిగా విఫలమయిందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో 2001లో నిర్మించిన క్వార్టర్స్‌ను రిపేరు చేయకపోవటంతో కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, నీటి సమస్య తలేత్తుతున్నందున క్వార్టర్స్ పైన సింథటిక్ టాంక్‌లను అమర్చాలని ఐఎన్‌టియుసి ప్రతిపాదనలు చేసినప్పటికి యాజమాన్యం పట్టించుకోవటం లేదన్నారు. గత ఐదేళ్ల క్రితం చేపట్టిన క్వార్టర్స్ నిర్మాణం ఇంకా పూర్తవనందున అద్దె ఇండ్లలో జీవిస్తున్నారని, దీంతో ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను డబుల్ బెడ్ రూంల కోసం కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నందున అట్టి ప్రయత్నంను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం 8 ఇంక్లయిన్ కాలనీ వద్ద క్వార్టర్స్ నిర్మాణంలో ఉన్నందున పూర్తయిన క్వార్టర్స్‌ను కార్మికులకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు అండెం రఘుపతిరెడ్డి, నాయకులు అశోక్, బి మదుకర్‌రెడ్డి, సిరంగి రాజయ్య, బానోతు రాములు, కుడుదుల శంకర్, సంది జానార్ధన్, బండి శ్రీనివాస్, భాస్కర్, సురేందర్‌రెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

## దళితులకు వైస్ ప్రసిడెంట్ కేటాయించాలి

భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఉపాద్యక్ష పదవిని దళితులకు కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు గడిపె చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు, ప్రేంసింగ్ కోరారు. శనివారం యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్యను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ ప్రసిడెంట్ పదవిని దళితులకు ఇవ్వాలని ఇప్పటికే కవిత, మిర్యాల రాజిరెడ్డిని కలసి వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించటం జరిగిందని అన్నారు. భూపాలపల్లి ఏరియాలో మరో మారు గుర్తింపు సంఘంగా ఎన్నిక అవ్వాలంటే దళితులకు ఈ అవకాశం కల్పించాలని కోరారు. వారి వెంట నాయకులు దాసరి లింగయ్య, మాతంగి రమేష్, శ్రీకాంత్, కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

**-విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం**

రేగొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజారాం అధ్యక్షతన వార్షిక సమావేశం సందర్భంగా మండల కేంద్రంలోని కేజిబివి విద్యార్థులకు 'పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర' అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. విదాయర్థి దశ నుంచే పిల్లలకు పర్యావరణ స్పృహను పెంపొందించాలని, అడవుల సంరక్షణ ఆవశ్యకతను గుర్తించాలని రిటైర్డ్ అటవీ అధికారి పురుషోత్తం కోరారు. రాష్ట్ర పార్యవరణ సబ్ కమిటీ కన్వీనర్ ధర్మ ప్రకాష్, మైనింగ్-పర్యావరణం అనే అంశంపై మాట్లాడుతూ..పర్యవరణాన్ని రక్షిస్తూనే సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రదర్శించిన మేజిక్‌లు, అందులోని మాయలు రహస్యాలు పిల్లలను ఆలోచింపజే శాయి. ఈకార్యక్రమంలో కార్యదర్శి బోట్ల కుమార్, రేగొండ మండల కన్వీనర్ మార్త రాజేందర్, కార్యదర్శి నరసింహా, సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ వేల్పుల రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇదేం సర్వసభ్య సమావేశమో ఏమో..

## గ్రామంలోని సమస్యలు చెప్పడానికి సర్పంచ్లు ఏ రాలే..

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఎక్కడి సమస్యలు అక్కడే సమస్యలను పరిష్కరించేందుకునే వేదిక సర్వసభ్య సమావేశం ప్రతి రెండు నెలలకోసారి నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి స్థానిక సమస్యలను అధికారుల ముందు ఉంచడానికి వస్తారు కానీ శనివారం తలమడుగు మండల అధ్యక్షురాలు కళ్యాణలక్ష్మి రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే సమావేశానికి మండలంలో 28 గ్రామ పంచాయతీ ఉండగా కేవలం ఎనిమిది 8 సర్పంచులే రావడం చాలా బాధాకరం. గ్రామాల్లో ఉన్న సమస్యలపై రెండు నెలలకోసారి దొరికే ఒక వేదిక ఈ సర్వసభ్య సమావేశం దీనికి కూడా ఈ ఒక్క రోజు సమయం కేటాయించ కపోతే ప్రజల సమస్యల కోసం ఆ సర్పంచులు ఏం పోరాడుతారని ప్రజలకు ఎలా న్యాయం చేస్తారు. ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే నిలుచుకుంటాయి. వారి సమస్యల కోసం నిర్వహించే ఈ సమావేశానికి రాకపోవడం అనర్హులుగా పలువురు అంటున్నారు. ప్రజా ప్రతినిధులే కాదు కొంత మంది అధికారులు కూడా రాకపోవడంతో అధికారులకు నోటీసులు జారీ చేస్తామని ఎంపీపీ జడ్పీటీసీ, ఎంపీడీఓలు అన్నారు. వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు వారి వారి గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల ముందు పెట్టారు. 24 గంటల కరెంటు అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడానికి పనికొస్తుంటుందని, తప్ప ఏ రోజు కూడా 24 గంటల కరెంటు అటు రైతులకు ఇటు ప్రజలకు అందడం లేదని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. మిషన్ భగీరథ పనుల గురించి మాట్లాడడమే వేస్ట్ అని భావిస్తున్నామని ఆయా గ్రామాల సర్పంచులు అన్నారు. ఖోడద్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో గత రెండు మూడు నెలల నుంచి చాలా అవస్థలు ఎదుర్కొంటున్నామని గ్రామంలో ఏ చిన్న ప్రాబ్లం వచ్చిన మండల కేంద్రానికి రావడం ఉందని వెంటనే మా గ్రామానికి ఏఎన్ఎంను వేయించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బంధు పథకంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని గ్రామంలో మండలంలో కమిటీలు వేసి నిరుపేద కుటుంబాలకు జెన్యూన్ కుటుంబాలను చూసి దళిత బంధు పథకాన్ని వారికి ఇవ్వాలని సర్పంచ్ సమాచారం లేకుండా ఏది చేసిన గ్రామ సభ నిర్వహించి నిరుపేద దళితులకు దళితబందు ఇవ్వాలని తలమడుగు సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో 25లక్షలతో అంబేద్కర్ భవన్ కోసం సాంక్షన్ కావడం జరిగిందని కానీ ఇప్పటికీ ఆ భవనం కాకపోవడం చాలా బాధాకరమన్నారు. కేసీఆర్ కిట్టు రెండు కానుపులకే లభిస్తుందని, మూడోసారి కేసీఆర్ కిట్టు ఇవ్వబడదని డాక్టర్ వంశీ తెలిపారు. దండోరి చెక్కుల సమయంలో సమాచారం లేకుండా ఇవ్వడంతో చెక్కులను అందజేయడం పట్ల మండలంలోని నాయకులు మధ్య గొడవలు జరిగాయని ట్రావెల్ వెల్ఫేర్ అధికారులు ప్రతి సమావేశానికి ప్రోటోకాల్ తప్పకుండా సమాచారాన్ని అందించాలని కోరారు. అనంతరం మండలంలో నూతనంగా ఎన్నికైనా విలేకరుల కమిటీ సభ్యులను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఎంపీఓ సంఘానికి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మండల ఎంపీఓ దిలీప్‌కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, ఎంపీడీఓ రామాకాంత్, ఎంపీఓ దిలీప్‌కుమార్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంచండి

## -ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:

గిరిజన విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంచేలా విద్యాబోధన చేయాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు.



శనివారం ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ (బి) బాలికల, లక్షెట్టిపేట్ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి అక్షర జ్యోతి కార్యక్రమం నిర్వహణను పీఓ పరిశీలించారు. ముందుగా స్టోర్ రూమ్‌లో రికార్డులను పరిశీలించి, ప్రతి రోజు వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. వంటగదిలో శుభ్రతను, సరుకులు, కూరగాయాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై ఉపాధ్యాయులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గదిలో సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులలో విద్యా ప్రమాణాల పెంపునకు ఐటీడీఏ ద్వారా అక్షర జ్యోతి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** తలమడుగు తహసీల్దార్ కార్యాలయాన్ని 2021 బ్యాచ్‌కి చెందిన ట్రైనింగ్ కలెక్టర్ శ్రీనిజ శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ట్రైని కలెక్టర్‌కు తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ స్వాగతం పలికారు. రెవెన్యూ సంబంధిత విధులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తలమడుగులో పలు పెండింగ్ కేసులను పలు సమస్యలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు.



# ఉద్యమ నాయకుడికి ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జగిరిన బీసీల రాజ్యాధికార సభకు ఓయూ



నుంచి వచ్చిన ఎల్చల దత్తాత్రేయ ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా బీసీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘాల అసోసియేట్ అధ్యక్షులు చిక్కల దత్తు, జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ కో రెడ్డి, పార్థసారథి, జగదీశ్వర్, బీసీ యువజన సంఘాల అధ్యక్షులు ప్రమోద్, శ్రీనివాస్, విజయ్, అంజన్న యాదవ్, సంతోష్ పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి

## -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

పెన్షనర్ల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తన వంతుగా పూర్తి సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే జోగురామన్న భరోసా కల్పించారు. పట్టణంలోని టీఎన్‌జీఓస్ భవనంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డే కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వందేమాతర గీతాన్ని అలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ప్రతినిధులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. సంఘం ప్రతినిధులతో కలిసి సమస్యల సాధనక తనవంతుగా పూర్తి సహకారం అందజేస్తానని హా మీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, కిష్టయ్య, టీఎన్‌జీఓస్ అధ్యక్షులు సంద అశోక్, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు దేవిదాస్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# టీఆర్ఎస్, బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్

జైనథ్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యమంత్రి కోరట గ్రామానికి 216 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని ఇచ్చిన హామీలను వెంటనే నేర్చుకోవాలని, లేనిపక్షంలో ధర్నా, ఆందోళన కార్యక్రమాలను చేపడతామని బీజేపీ జిల్లా




అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. గిమ్మ గ్రామం నుంచి కోరట, చనాకా గ్రామాలను కలిపే రోడ్లను వెంటనే పురుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వాగ్ధానాలు చేశారు.. స్వయాన ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే 2016లో హామీలు ఇచ్చారన్నారు. కానీ ఏండ్లు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేయకుంటే వచ్చే రోజులలో జోగురామన్న ఇల్లు ముట్టడిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాందాస్, వామస్, అంకత్, రమేశ్, రత్నాకర్‌రెడ్డి, దినేష్ మటోలియా, ముకుంద్‌రావు, మేస్రం కృష్ణ, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదవ రోజు ప్రశాంతంగా పోలీసు దేహదారుఢ్య పరీక్షలు

## - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సంబంధించిన రెండ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న శారీరక దేహదారుఢ్య పరీక్షలు తొమ్మిదవ రోజు స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ మైదానంలో ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదవ రోజు 1470 అభ్యర్థులు రావాల్సి ఉండగా, 1292 మంది అభ్యర్థులు హాజరై 178 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులలో 666 అభ్యర్థులు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత పొంది చివరి రాత పరీక్షకు అర్హత సాధించారు. అభ్యర్థులలో ఎక్కువ శాతం అభ్యర్థులు పరుగు పందెం, లాంగ్ జంప్లలో విఫలం చెందుతున్నారని, సరైన శిక్షణ, ఉద్యోగ ం సాధించాలనే లక్ష్యంతో ఉన్న అభ్యర్థులు మాత్రమే ఉత్తీర్ణత పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సి సమయ్ జాన్ రావు, డీఎస్పీలు ఉమేందర్, ఎన్ఎస్‌వి వెంకటేశ్వరరావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, ఐ జీవన్‌రెడ్డి, ఎస్ సుందర్‌రావు, పోలీసు కార్యాలయం ఏవోయూనూస్ అలీ, సూపరింటెండెంట్లు జోసెఫిన్, ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ఆరోపించారు. విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శనివారం విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని జన్కాపూర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏఓ రఫతుల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల యొక్క ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ 3500 కోట్లు పెండింగ్‌లో ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యాక్షుడు రాసపుట్టు రమ్య, దుర్గం అజయ్, జిల్లా సహాయ కార్యదర్శి వైష్ణవి, జిల్లా కోశాధికారి గోలేటి ప్రదీప్, జిల్లా కమిటి సభ్యులు రమేష్, కోటేశ్వర్, జాడి విలాస్, నితిన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో సింగరేణిలో పినిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆ శాఖ డైరెక్టర్ బలిరాంను కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాత డీఎంఎఫ్‌టి నిధులు విడుదల చేయాలని, తిర్యాణి మండలంలోని పునరావాస గ్రామాలకు చెందిన 34 జీవో ద్వారా నియామకమై మందమర్రి ఏరియాలో బదిలీ వర్కర్స్‌గా పనిచేస్తున్న వారిని దగ్గరలోని గోలేటి, అబ్బపూర్‌లో మైన్‌లలో తీసుకోవాలని, సింగరేణి పరిధిలోని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఆసిపాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్,కమ్యూనిటిహాల్స్, కల్వర్టుల నిర్మాణము, వివిధ అభివృద్ధి పనులకు డీఎంఎఫ్‌టి నిధులు మంజూరు చేయాలని, పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## ఎకరానికి 15 వేలు రైతుబంధు ఇస్తాం

### ... టిపీసీసీ సభ్యుడు గణేష్

**జైనూర్,ప్రభాతవార్త :**

రైతుబంధు పథకంలో సంవత్సరానికి ఒక ఎకరానికి 15 వేలు రైతుబంధు ఇస్తాం అని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు, ఆసిఫాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాథోడ్ గణేష్ అన్నారు. శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మండలంలోని రాసిమెట్ట, భుసిమెట్ట గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి రైతులు, ప్రజలు, నిరుద్యోగులు పడుతున్న కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే రైతులపై ఉన్న రైతు రుణం ఏకకాలంలో రూ. రెండు లక్షలు మాఫి చేస్తాం అని అన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డ్ కలిగిన ప్రతీ కుటుంబానికి రూ. వేయి రూపాయలు అందించే పథకం అమలు చేస్తామని అన్నారు. అనంతరం జమ్మి ఎంపిటిసి లాల్పాడె మహేదేవ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల అధ్యక్షుడు ముఖిద్, పార్టీ సీనియర్ నాయకుడు రాఫిక్, యువ నాయకుడు తౌఫిక్ పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్‌టిపి పార్టీ అధినేత్రి షర్మిలమ్మ జన్మదిన వేడుకలు

**జైనూర్,ప్రభాతవార్త :**

వైఎస్సాఆర్ టిపి పార్టీ అధినేత్రి షర్మిలమ్మ జన్మదిన వేడుకలు శనివారం జైనూర్ మండల కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భూక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వహిద్‌ఖాన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ త్వరలో పార్టీ అధినేత్రి కుమ్రం భీం జిల్లాలోని అన్ని మండలాల్లో బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సమక్షంలో సుమారు వంద మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గౌరి కొలామ్ గూడా గ్రామ పంచాయతీ చెక్ పవర్ వార్డు మెంబర్ ఖ్యామోద్దీన్, కెరమెరి మండల అధ్యక్షుడు బానోత్ తిరుపతి, జిల్లా ప్రచార అధ్యక్షుడు పవర్ హన్మంతులు ఉన్నారు.



## 4వ రోజుకు చేరిన హమాలీల నిరవధిక సమ్మె

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఈనెల 14వ తేదీన ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారంతో 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు చార్జీలు పెంచాలని, ఇప్పటి తమ చార్జీలతో కుటుంబ పోషణ భారంగా మారిందని హమాలీల సంఘం మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు తమకు చార్జీలు పెంచాలని, చార్జీల పెంపు జీవో వచ్చే వరకు నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మెలో హమాలీలు గొర్లపల్లి వెంకటి,నాయిని శంకర్, నాయిని మారుతి,గణేష్,సతీష్,బాపురావు,రమేష్,గొంతయ్య,మల్లేష్ పాల్గొన్నారు.

## పాడిరైతు కుమార్తె వివాహానికి విజయడైరీ పెండ్లికానుక

**లింగాలఘణపురం, డిసెంబరు17 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలంలోని నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘంకు పాలుపోసే పాడి రైతు పయ్యంల ఉప్పలయ్య కుమార్తె వివాహానికి గాను శనివారం విజయడైరీ వారు పెండ్లి కానుకగా రూ.5వేల విలువైన చెక్కును డైరీ సూపర్‌వైజర్ కావటి ఉదయ్‌భాస్కర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సమ్మయ్య, కార్యదర్శి తాళ్లపల్లి యాదగిరి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నవదంపతులకు ప్రముఖుల అశీర్వాదాలు

**నెల్లికుదురు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన డివిజన్ బిఅర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుఉలు కొమ్మినేని సందీఫ్ పటేల్ వివాహ్ వేడక మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మహాబూబాబాద్ శాశన సభ్యులు బానోతు శంకర్‌నాయక్,సీతామహాలక్ష్మి దంపతులు,భూపాలపెల్లి జడ్పి చైర్‌పర్స్ న్ జక్కుల శ్రీహర్షినిరాకేష్ దంపతులు, ప్రముక గాయిత్రీ గ్రానైట్సు నిర్వహాకులు వద్దిరాజు కిషన్, స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవిన వీన్‌రావు, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, నెల్లికుదురు సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, శ్రీరామగిరి పిఏసిఎస్ అధ్యక్షులు గుండా వెంకన్న, బిఅర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,యూత్ డివిజన్ అధ్యక్షులు చిర్ర యాకాంతం, ప్రధాన కార్యదర్శి గూదే వీరన్న, మానుకోట పట్టణ యూత్ బిఅర్ఎస్ అధ్యక్షులు యాళ్ల మురళిధర్‌రెడ్డి, నాయకులు జంగవంశీ, ప్రకాష్, మహేష్ పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :**

సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను సర్పంచ్ ఖలీలా బేగం ఆజామ్ అధ్యక్షతన 31మందికి చెక్కులను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, అధికారులు, జిల్లా మండలపరిధి నాయకులు, లబ్ధిదారులు,పాల్గొన్నారు.





## మాజీ దళనేత విక్రంకు కన్నీటి వీడ్కోలు

### సంతాపసభలో పలువురి నివాళులు

*గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

పాము కాటుకు గురై మృతి చెందిన న్యూడెమోక్రసీ మాజీ అజ్ఞాత దళ కమాండర్, పార్టీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజనల్ కమిటీ సభ్యుడు పెనక వెంకన్న అలియాస్ విక్రం అంత్యక్రియలను మండలంలోని జగన్నాయకులగూడెంలో శనివారం నిర్వహించారు. గ్రామస్తులు, బంధువులు, పార్టీ శ్రేణుల కన్నీటి వీడ్కోలు మధ్య పార్టీ సాం ప్రదాయ పద్దతిలో అంత్యక్రియల ప్రక్రియ నిర్వహించారు. అరుణోదయ కళాకారుల డప్పు నృత్యాలు, పాటల మధ్య గ్రామం నుండి స మ్శానవాటిక వరకు వెంకన్న (విక్రం) మృతదేహంతో ర్యాలీ నిర్వహించారు. అక్కడ తుది జోహార్లు అర్పించి అంత్యక్రియల తంతు పూర్తి చేసారు. ఈనెల 16న ఉదయం తన పొలం వద్ద పాము కాటుకు గురై వెంకన్న మృతి చెందిన విశయం తెలిసిందే. అదే రోజు సాయంత్రం గూడూరులో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన మృతదేహాన్ని జగన్నాయకులగూడెం తరలించి పార్టీ శ్రేణులు, బంధువుల కడసారి చూపు కోసం ఉంచారు. శనివారం ఉదయం నుండే ఎన్డీ పార్టీ దాని అనుబంధ సంస్థల నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు వెంకన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాపసభ నిర్వహించగా వెంకన్న తన ప్రస్థానంలో ఎన్డీ పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఉద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన ఆశయ సాధన కొరకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంత్యక్రియల కార్యక్రమంలో న్యూడెమోక్రసీ, ప్రజాపంథా, ఎఐకెఎంఎస్ రాష్ట్ర, జిల్లా,



## విశ్రాంత ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

*మహబూబాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు కెసిఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా పట్టణంలోని ఎస్ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడేళ్ల పాటు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవ కార్యక్రమాల పట్ల తమ సమయాన్ని వెచ్చించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మార్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**క్రిస మ్మస్ దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే:**

క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం నిరుపేద క్రిస్టియన్ కుటుంబాలకు కెటాయించిన నూతన వస్త్రాలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవితలు శనివారం పంపిణీ చేసారు. ఈ మేరకు స్థానిక తహసిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మతాలను గౌరవిస్తు వారి పండుగలను ప్రభుత్వమే నిర్వహిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులతో కేక్ కట్ చేయించి మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, గోగుల రాజు, రఘు, రఫిక్, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఓ ట్రేడింగ్ కంపెనీకి చెందిన కార్మికుడు భూక్య రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను మారె ్కట్ చైర్మన్ మర్రి నారాయణరావు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5 వేల ఆర్థికసాయం అందజేసారు. మార్కెట్ పరిధిలో గుర్తింపు పొందిన కార్మికులు మృతి చెందిన సందర్భంగా మార్కెట్‌కు సెలవు ప్రకటించడం వల్ల వారి కుటుంబాలకు చేకూరే ప్రయోజనం ఏమీ ఉండని పరిస్థితి ఉందని చైర్మన్ ఆవేదన వ్యక్తం చేసారు. మార్కెట్‌కు సెలవు ప్రకటించకుండా కార్మికుడు పని చేస్తున్న సంస్థతో పాటు మార్కెట్ నుండి కొంత ఆర్థికసహాయం అందజేసే ప్రయత్నం చేయాలని, అదేవిధంగా ఆరోజు వచ్చే ఆదాయంలో 10 శాతం కార్మిక పక్షాల నుండి బాధితుని కుటుంబానికి అందజేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీనిని అమలు పరచేందుకు వ్యాపార వర్గాలు, కార్మిక పక్షాల ప్రతినిధులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భట్టు శ్రీనివాస్, డైరెక్టర్ సంకేపల్లి జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శులు అమరలింగేశ్వర్‌రావు, రాజు, సూపర్‌వైజర్ రాజేందర్, ఇఫ్టూ నాయకులు శివారపు శ్రీధర్, బట్టమేకల రాజు పాల్గొన్నారు.



## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపి

*మహబూబాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను మహబూబాబాద్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత శనివారం లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈమేరకు ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 70 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.36.62 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను ఎంపి తన చేతుల మీదుగా లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మడప తిప్పని నాయకుడిగా కెసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయి ఉన్నారన్నారు. నిరుపేదల వైద్య ఖర్చుల కోసం సిఎం సహాయనిధి నుండి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అందజేస్తున్న సిఎంకు ప్రజలు రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, బోడ పృథ్వీరాజ్, కౌన్సిలర్లు బాణోతు హరిసింగ్, దాసరి అర్షికరవీష్, దామరకొండ ప్రవీణ్, పంజాల శ్రీనివాస్, బోడ లక్ష్మణ్, పొన్నాల యుగేంధర్ పాల్గొన్నారు.



## ఎంపీపీని పరామర్శించిన పంచాయతీ కార్యదర్శులు

*పాలకుర్తి, డిసెంబరు17 ప్రభాతవార్త :*

పాలకుర్తి ఎంపీపీ నల్లనాగిరెడ్డికి ఇటీవల గుండెకు వాల్స్ ఆపరేషన్ చేయడంతో మండలంలోని రాఘవాపురంలో విశ్రాంతి తీసుకుంటున్న నాగిరెడ్డిని శనివారం మండలపంచాయతీ కార్యదర్శులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆయన ఆరోగ్యంపట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు చుక్కా లింగయ్య, యుగంధర్, వెంకటేశ్, మహేష్, రమ్య, శిరీష, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.




## పిసిసిలో యువతకు సముచితస్థానం

*గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

ఇటీవల ప్రకటించిన టిపిసిసి నూతన కార ్యవర్గంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి యువతకు సముచితస్థానం కల్పించారని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. ఈ సందర ్భంగా టిపిసిసి అధినేత రేవంత్‌రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు సతీష్ తెలిపారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రా ష్ట్ర కాంగ్రెస్‌లో యువతకే అధిక ప్రాధాన్యత ఉంటుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో



కాంగ్రెస్ పార్టీదే గెలుపని అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకత్వం పార్టీకి అండగా ఉండాలన్నారు. సతీష్‌గౌడ్‌తో పాటు రేవంత్ెండ్డిని కలిసిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్‌రెడ్డి కూడా ఉన్నారు.

## అవార్డు రావడం హర్షణీయం

*కేసముద్రం, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన దళిత సామాజిక కార్యకర్త పానుగంటి విష్ణువర్ధన్ అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు



అందుకోవడం హర్షణీయమని ధాత్రి రైతు సేవా సంఘం ముఖ్య సలహాదారు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో కేసముద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విష్ణువర్ధన్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నేషనల్ హ్యూమన్‌రైట్ ్స సంస్థ ద్వారా విష్ణువర్ధన్ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమన్నారు. దీనిని గుర్తించిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారు అంబేడ్కర్ ఫెలో షిప్ అవార్డును ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో విష్ణువర్ధన్‌కు అందజేయడం గర్వకారణమన్నారు. విష్ణువర్ధన్ భవిశ్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఇంకెనో ్న అవార్డులు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొనకటి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసు సతీష్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోషాధికారి కొడారి నాగే ంద్రబాబు, యార సాగర్, పోతుల రవి, సామ సుధాకర్‌రెడ్డి, కనె ్నబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.

## ఎంసీహెచ్ వార్డులలో హీటర్ల ఏర్పాటు

*జనగామ రూరల్, డిసెంబరు17 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా చంపక్‌హిల్స్‌లోని మాత శిశు సంరక్షణకేంద్రం ఎంసీహెచ్‌లో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతున్న గర్బిణీలు, పిల్లలకు చలికాలం దృష్ట్యా వార్డులలో హీటర్లు ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు, షిఫ్టుల వారీగా డాక్టరున్న, వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఏ సమయంలోనైనా వైద్యసేవలు పొందుటకు ఎంసీహెచ్‌కు రావచ్చని ఆయన తెలిపారు.



# వాడీ వేడీగా కౌన్సిల్ సమావేశం

బల్దియాకు నిధుల కరువు

కాంట్రాక్టర్లు ముందుకు రాక అభివృద్ధికి తిప్పలు

డివిజన్లలో ప్రారంభోత్స వాలకే పరిమితమైన అభివృద్ధి పనులు

అసహనం వ్యక్తం చేస్తున్న పలువురు కార్పోరేటర్లు

మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం





ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశం వాడీవేడీగా జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ ముందుంచిన ఎజెండా అంశానికి అలాగే నిధులకు తిప్పలున్న అన్నపూర్ణ పథకం చెల్లింపుకు రూ. 1కోటి 65లక్షల 500లు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మొదట కౌన్సిల్ సభనుద్దేశించి మేయర్ గుండుసుధారాణి మాట్లాడుతూ కార్పోరేటర్ల, అధికారులందరికీ రాబోవు క్రిస్మస్, నూతన సంవత్సరం భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ ఎంహెచ్‌యుఏ మంత్రిత్వ శాఖ ద్వారా స్వచ్ సర్వేక్షన్ 2022 ఫాస్ట్ మూవింగ్ సిటీస్‌లో జాతీయ స్థాయిలో చరిత్రాత్మక ఓరుగల్లు నగరం 3వ ర్యాంకు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాను. గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షన్ 10లక్షల లోపు జనాభా నగరాల్లో జాతీయ స్థాయిలో 115 ర్యాంక్ పొందగా ఈ ఏడాది 62వ ర్యాంక్ సాధించి 53 స్థానాలు మెరుగుపర్చుకొన్నందుకు దేశవ్యాప్తంగా ఫాస్ట్ మూవింగ్ సిటీస్‌లో 3వ ర్యాంక్ సాధించామని తెలిపారు. అనంతరం కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పోరేటర్లు మాట్లాడుతూ నగరంలోని పలు డివిజన్లలో మిషన్ భగీరథ ద్వారా పైప్‌లైన్ల లీకేజీల వల్ల నీరు కలుషితం అవడమే కాకుండా కొన్ని చోట్ల రోడ్లమీద నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో మంచినీరు రాకపోవడం, త్రాగునీరు వచ్చినప్పటికీ కొద్దిసేపు మాత్రమే మంచినీళ్ళు వస్తున్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు సమావేశంలో తెలిపారు. అంతేకాకుండా డివిజన్‌లో సుమారు 9నెలలుగా కొన్ని చోట్ల కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవం చేసిన అభివృద్ధి పనులు ప్రారంభోత్స వాలకే పరిమిత మయ్యాయని బల్దియాలో నిధులు లేవనే ఆరోపణల మధ్య కాంట్రాక్టర్లు కూడా ముందుకు రావడం లేదని ఒక వేళ కొన్ని చోట్ల పనులు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు కాంట్రాక్టర్ల కు చెల్లించకపోవడం వల్ల అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే ఆగిపోతున్నాయని కార్పోరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తమ తమ డివిజన్లలో కొన్ని రోజులుగా స్వచ్ఛ భారత్ ఆటోలు రాకపోవడం, కోతుల పందుల కుక్కల బెడద వంగిన విద్యుత్ స్థంబాలు వీధి దీపాలు స్మశాన వాటికల ఏర్పాటు రోడ్ల మరమ్మత్తులు డ్రైనేజీల నిర్మాణం అంతర్గత రోడ్లు, మంచినీటి పైప్‌లైన్ల కనెక్షన్స్ మంజూరు చేయకపోవడం వంటి సమస్యలు గత కొంతకాలంగా అలాగే ఉన్నాయని ఈ సమస్యలు పరిష్కరించుటకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్‌లు కోరగా ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బల్దియా కమీషనర్ పి. ప్రావీణ్య, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పోరేటర్లు, బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, పబ్లిక్ హెల్త్ ఎన్‌పీడీసీఎల్ వైద్య ఆరోగ్య శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేహ దారుఢ్య పరీక్షల్లో అపశృతి

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :



పోలీస్ నియామకల్లో భాగంగా కేయూ మైదానంలో నిర్వహిస్తున్న దేహ దారుద్య పరీక్షల్లో భాగంగా నిర్వహించిన 1600 మీటర్ల పరుగు అనంతరం ఆస్వస్థతకు గురైన అభ్యర్థిని ఎంజీఎంకు పోలీస్ అధికారులు తరలించారు. అభ్యర్ధి అస్వస్థతకు గురైనట్లు సమాచారం అందుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఎంజీఎం చేరుకొని అస్వస్థతకు పొందిన అభ్యర్ధికి అందిస్తున్న చికిత్సను పరిశీలించడంతో పాటు అభ్యర్థి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని అస్వస్థతకు గురైన అభ్యర్ధికి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా పోలీస్ కమిషనర్ వైదులకు సూచించారు.

# రాష్ట్రస్థాయి క్రాస్‌కంట్రీ పోటీలకు సతీష్



గూడూరు, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్ధి ఎం.సతీష్ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికయ్యాడు.

మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్న సతీష్ తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పిడి టి.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. అండర్-16 విభాగంలో నిర్వహించిన రెండు కిలీమీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి క్రాస్‌కంట్రీ పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈనెల 18న మహబూబాబాద్‌లోని ఎన్‌టీ ఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనుండగా సతీష్ ఈ పోటీలో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా సీతానాగారం ఆశ్రమోన్నతపాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయ బృందం సతీష్‌ను అభినందించింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లుతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విధులకు గైర్హాజరైన ఎంపిడీఓపై జెడ్పిచైర్మన్ ఆగ్రహం

విధులు చేతకాకపోతే ఇళ్లకు వెళ్లవచ్చు

ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు

నూతన ఎంపిడీవోను నియమించాలని

జెడ్పీసీఈఓకు వినతి

ఆకస్మిక తనిఖీలో జెడ్పి చైర్మన్



ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:

స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని శనివారం ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఎంపీడీఓ కుమార్ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజర్ కావడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతా రాహితంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ విధులకు చేతకాకపోతే సెలవులో ఇంటికి వెళ్లవ చ్చన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా సహించేది లేదన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన ఎంపీడీఓను నియమించాలని జెడ్పీసీఈఓను చరవాణి ద్వారా కోరారు. జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ వెంట ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్ గౌడ్, జాడి భోజారావు తదితరులన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను కలిసిన పిటిసి ప్రిన్సిపాల్



మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్17:

వరంగల్ పోలీస్ కమిషనర్ నూతనంగా భాధ్యతలు స్వీకరించిన వరంగల్‌పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐ.పి.ఎస్ ను మామునూర్ పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ మర్యాద పూర్వకంగా కలుసుకోని పూల మొక్కలను అందజేసారు. ఆ సందర్భంగా శిక్షణ కేంద్రం పనితీరు తో పాటు ప్రస్తుతం శిక్షణ కేంద్రం లో శిక్షణ పొందుతున్న వారి వివారాలను పోలీసు కమిషనర్ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన రంజిత్

ధర్మసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:

ముఖ్యమంత్రి కేసిఆర్ ను బిఆర్ఎస్ జాతీయ పార్టీ సోషల్ మీడియా ధర్మసాగర్ మండల ఇంచార్జి గుర్రాల రంజిత్ ఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ కి గుర్రాల రంజిత్ శుభాకాంక్షలు తెలిమజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ కలవడానికి అవకాశం కల్పించిన తన రాజకియ గురువు అయినా ఎమ్మెల్సీ రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి తీన్మార్ మల్లన్నకు లేదు..

కాటారం, ప్రభాతవార్త

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును విమర్శించే అర్హత తీన్మార్ మల్లన్నకు లేదని యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్ అన్నారు. తీన్మార్ మల్లన్న శ్రీధర్‌బాబుపై చేసిన అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో అనుక్షణం శ్రీధర్‌బాబు అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజాసమస్యలపై పోరాడుతున్నారని గుర్తు చేశారు. మంథని నియోజకవర్గంలో శ్రీధర్‌బాబు ప్రజాసేవలో, అభివృద్ధి కార్యక్రమాలల్లో ముందుంటారని అన్నారు. నియోకవర్గంలో అనేక హత్యలు, న్యాయాన్ని కాపాడే న్యాయవాద దంపతులను నడి రోడ్డుపై నరికి చంపిన విషయాన్ని తీన్మార్ మల్లన్న ఎందుకు మర్చిపోయారో చెప్పాలన్నారు. బురద జల్లే కార్యక్రమాలు చేస్తే చూస్తూ సహించేది లేదని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ప్రజలు శ్రీధర్‌బాబు బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నారని విక్రమ్ తెలియజేశారు.